హైదరాబాదు ఎడిషన్

HYDERABAD EDITION

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి బుధవారాలు — కాత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది. తప్పక చదవండి!

ఉదయం
హైదరాబాదు
మంగళవారం
17-5-1977
THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 231
Licenced to Post Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

సంపుటం: 64
సంచిక: 46
పుటలు: 6
వెల: 30 పైసలు

మీకు ప్రయోజనకరమైనది
కుటుంబంలో ఎవరికి ఏ రోగం వచ్చినా కంగారుపడేపని లేదు. అందుబాటు రకాల ప్రఖ్యాత వైద్యులు, ప్రతి రోగానికి ఇంగ్లీషు, ఆయుర్వేద, హోమియో, ప్రకృతి, మూలికా మందుల వివరాలు అందరికీతెలిసేలా "ఐదు వైద్య విధానాలు" అన్న తెలుగు పుస్తకంలో వ్రాశారు. అన్ని షాపుల్లో దొరికే మందులే. పోస్టేజీతో రు. 20 అయ్యే బదులు పుస్తకాన్ని అప్పుడే వ్రాసి తెప్పించుకొనే వారికి రు. 15 లకే వస్తుంది. ఈ తగ్గింపు శనివార మాత్రమే.
దేశసేవ ప్రచురణలు, 5/3, ఆర్.టి.సి. బంజాగుట్టకాలని, హైదరాబాదు—4 కు మీకో పుస్తకం పంపమని వెంటనే వ్రాయండి.

మంత్రిపదవికి శ్రీ సూర్యనారాయణ రాజు రాజీనామా: గవర్నర్ ఆమోదం

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాదు, మే 17: ఆంధ్రప్రదేశ్ పశుసంగరక్షణ శాఖామంత్రి రాజా సాగి సూర్యనారాయణరాజు తమ మంత్రి పదవికి నిన్న రాజీనామాచ్చారు. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు తమ రాజీనామాలేఖను సాయంత్రం 4 గం. లకు బంట్రోతుద్వారా పంపించారు. ముఖ్యమంత్రి సచివాలయానికి తమ బసనుండి బయలుదేరుతూ ఉండగా రాజీనామా లేఖ అందినది. ఆయన సచివాలయానికి వచ్చి ఆ లేఖను గూర్చి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి నివేదించి దాన్ని ఆమోదించవలసినదిగా గవర్నరుకు సిఫార్సు చేస్తున్నామని టెలిఫోనులో చెప్పారు. దానికి ఆయన తమ ఆమోదాన్ని తెలిపారని శ్రీ వెంగళరావు అన్నారు.



సోమవారం రాత్రి 8 గం. లకు రాజభవనం నుంచి విడుదలైన ప్రకటనలో రాజా సాగి సూర్యనారాయణరాజు ఇచ్చిన రాజీనామాను గవర్నరు శ్రీమతి శారదా ముఖర్జీ నిన్న సాయంత్రం నుంచి ఆమోదించినటుల తెలియ చేశారు.

ముఖ్యమంత్రి అభిప్రాయం

శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు రాజీనామా వల్ల కాంగ్రెసు బలానికి ఏమీ నష్టం లేదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు పత్రికల వారికి నిన్న రాత్రి చెప్పారు. రాజాగారి చర్యలు భరించలేనివిగా తయారైనవనీ, కాంగ్రెసు వ్యతిరేక కార్యకలాపాలు హెచ్చయినవనీ అందువల్ల రాజీనామా ఎప్పుడవస్తుందా, ఎప్పుడు దాన్ని ఆమోదిద్దామా అని ముఖ్యమంత్రి ఎదురు చూసి అది రావడంతోటే [illegible] ఏంచారని అభిజ్ఞవర్గాలవారు చెబుతున్నారు. అయిదు గంటలకు పత్రికల వారు రాజాగారిని కలుసుకొని వారి రాజీనామాను గూర్చి అడగ్గా "అది కాబినెట్ సీక్రెట్— చెప్పగూడదు. ముఖ్యమంత్రిని అడగండి" అన్నారు. ముఖ్యమంత్రిని ఆరు గంటలకు పత్రికలవారు చూడగా ఒక గంట పోయాక తమను కలుసుకోవలసినదిగా చెప్పారు. ఉదయం నుంచీ రాజాగారి రాజీనామా వార్త వేగులవాళ్ళవారి ద్వారా ముఖ్యమంత్రి చేరిన పడినది. కొందరు మంత్రులు మధ్యవర్తిత్వం చేశారు. ప్రయోజనం కనిపించలేదు.

ముగ్గురు మంత్రుల విందు

మధ్యాహ్నం మంత్రి శ్రీ వి. పురుషోత్తమ రెడ్డి బర్కత్‌పురా బస లో మంత్రులు శ్రీ చేబ్రోలు హనుమయ్య, శ్రీ చనుమోలు వెంకట్రావు కలిశారు. విందు అయ్యాక భవిష్యత్ కార్యక్రమాన్ని గూర్చి ఆలోచించుకున్నారు. వారు ఏమి మాట్లాడుకున్నారని పత్రికలవారు అడగ్గా రేపటికి పరిస్థితిలో ఉంటామని అందులో పాల్గొన్నవా లోరు అన్నారు. వారు ముగ్గురూ రాజావారి అడుగుజాడల్లో వెడతారని ప్రజలిచ్చిన పదవులను గూర్చి అని సరిగా దని ముఖ్యమంత్రి ఖండించారు. అందులో ఒకరు తాము నిన్న ఏమీ చెప్పలేమనీ, ఇవాళ ఏమైనా చెప్పగలుగుతామనీ అన్నారు. 'మేము ముఖ్యమంత్రి అనుచరులము గదా' అని అందులో ఒకరు అన్నారు.

రాజీనామాకు దారితీసిన పరిస్థితులు

మునిగిపోయే పడవ నుంచి ముందు దూకడం మంచిదని రాగజాగరు మంత్రి పదవికి రాజీనామా ఇచ్చారనీ, కాంగ్రెస్ పడవ నుంచి జనతా పడవలోకి అడుగుపెడతారని రాజా సన్నిహితులు అంటున్నారు. కాంగ్రెసు పడవ ఆంధ్రలో ఇంకా వోటి పడవ గానేదనీ, తిట్టంగానే ఉన్నదనీ కాంగ్రెసు నాయకులు అంటున్నారు. రాజాగారి రాజీనామా గూర్చి పరిశీలకులు కొందరు శుభదినంగా అంటున్నారు. రాజాగారికి తమ జిల్లాసుంచి ఇంకొకరు మంత్రిగా ఉండటం ఇష్టం లేదు. మంత్రిగా శ్రీ భట్టం శ్రీరామమూర్తిని వెంగళరావు తీసుకుంటా మనుకున్నప్పుడు సాగి సోదరులు అభ్యంతర పెట్టారు. వారి అభ్యంతరాన్ని ముఖ్యమంత్రి లెక్కపెట్టక మంత్రివర్గం నుంచి తప్పించమని చెబుతూ వచ్చారు. అదీ సాధ్యపడ లేదు. రాజాగారికి అడవులశాఖ ఇమ్మన్నారు. అది రాలేదు. దేవుళ్ళ శాఖ ముఖ్యమంత్రి ఇచ్చారు. దాన్ని ప్రసాదాల శాఖగా రాజావారు చెబుతూ ఆ శాఖను నిర్వహించిన వారు పైకి పోరని దాన్ని వద్దంటూ వచ్చారు. ఎట్టకేలకు తిరుమల పుష్కరిణి రగడలో ఆ శాఖ పోయింది. అందుకు ఆయనకు సంతోషం కలిగినా తరువాత వచ్చిన పశుపోషణశాఖ తృప్తి కలిగించ లేదు. ఈ శాఖను నిర్వహించిన పూర్వ మంత్రులు ఇద్దరు కీర్తిశేషులైనారని ఎవరో అన్నారట. అదీగాక పశు పోషణ శాఖ వచ్చాక మంత్రిగారి కుక్కలు మూడు చచ్చిపోయినవట! అదీగాక లోక్‌సభ ఎన్నికల్లో రాజాగారికి రాజీనామాకు కొందరు లోక్‌సభకు విశాఖ జిల్లాసుంచి ఎన్నికైనారట. పదవడి కొత్తగా వచ్చిన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందరెడ్డి భట్టం అభిమాని అనిగూడా వారి అనుమానం. అయితే భట్టంమీద తామిచ్చిన ఆరోపణలను ముఖ్యమంత్రి విచారించక చిత్తబుట్టలో వేశారని గూడా రాజా వారి లక్ష్యం.

రాజాగారు మొన్న విశాఖనుంచి హైదరాబాద్‌కు చేరినప్పటినుంచీ ఒక క్షణం తీరిక లేకుండా గడిపారు. ముఖ్యమంత్రిని ఆయన ఢిల్లీ వెళ్ళేముందే కలిశారు. ముఖ్యమంత్రి రాజీనామా తొందరపడి చేసినదని తామొక్కరమే ఆకాశవాణిలో చెప్పగలిగామని రాజావారు అన్నట్లు చెబుతున్నారు. ముఖ్యమంత్రి తమ పదవికి కాంగ్రెసు అధ్యక్షులకు రాజీనామా లేఖ ఇచ్చినప్పుడుగాని, దానిపై జరిగిన చర్చల ముందుగాని వెనుకగా తమ సహచరులకు చెప్పలేదని రాజావారి అనుచరులు అంటున్నారు. పత్రికలవారు నిన్న సాయంత్రం రాజాగార్ని చూసినప్పుడు ఆయన సిల్కు లాల్చీ, తొడుక్కుని పదిహేళ్లలో తొమ్మిది వేళ్లకు బంగారు ఉంగరాలు పెట్టుకొని వచ్చేపోయే వారితో ముచ్చటలు జరుపుతూ ఉన్నారు. వెనక వెంకటేశ్వర చిత్రపటం, ముందు అలిమేలు మంగ, మరొక వెంకటేశ్వరు పటం ఉన్నాయి.

ముఖ్యమంత్రిసమాలోచనలు

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నిన్న రాత్రి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తాడేపల్లి మునలయ్యతో తమ బసలో మాట్లాడారు.

రాజాగారు చూస్తుండిన పశుపోషణ, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖలను, వేరే ఏర్పాటు జరిగేదాకా ముఖ్యమంత్రి చూస్తారు.

'రాజు తోడులేకుండారారు'

'రాజాగారు తోడులేకుండా రారు' అని జనతా పార్టీ నాయకులు ఒకరు రాజాగారి రాజీనామాకు తమ హర్షాన్ని వెల్లడిస్తూ అన్నారు. 'కొద్ది రోజులు వోపిక పడితే కాంగ్రెసులో ఎంత అసంతృప్తి ఉన్నదో వెల్లడి అవుతుంది. వోపిక పట్టి చూద్దాం' అని గూడా వారు అన్నారు.

జనతాపార్టీ నాయకుడు శ్రీ వి. శంకరగిరి సోమవారం మధ్యాహ్నం పశుసంగరక్షణ శాఖ మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజును ఆయన నివాసంలో కల్సుకున్నారు. రాజా రాజీనామా అనంతరం ఇద్దరు, ముగ్గురు మంత్రులు వారి అడుగుజాడల్లో నడువగలరని ఆశిస్తున్నట్లు శ్రీ శంకరగిరి అన్నారు. జూన్ 15 తర్వాత దేశంలోను, రాష్ట్రంలోను పరిస్థితులు మరింత శీఘ్రతరంగా మారగలవని ఆయన చెప్పారు.

శ్రీ సూర్యనారాయణరాజు ఇదివరకోసారి, నాగార్జున సాగర్ కాంగ్రెస్ శిక్షణ శిబిరం ముగిసిన తర్వాత ముఖ్యమంత్రికి తమ రాజీనామాను సమర్పించారు. ముఖ్యమంత్రిఆ రాజీనామాలేఖను చించివేసి, ఆయన రాజీనామా చేయరాదనీ, "గజం విద్య, పలాయనం నిద్య' అన్నట్లు మాట్లాడారు.

లోక్‌సభ ఎన్నికల ముందు కూడా, శ్రీ రాజు కాంగ్రెస్ నుండి తప్పుకుంటూరనే వదంతులు వచ్చాయి. వారి అనుచరులు కాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేశారనీ ఆరోపణలు కాంగ్రెస్ అధిష్ఠాన వర్గానికి పోయాయి. పరిశీలకులు కూడా ఎన్నికల్లో శ్రీ రాజు, వారి అనుచరుల పాత్రగురించి విపులంగా నివేదిక ఇచ్చారు.

శ్రీ రాజు రాజీనామా వార్త ఎవరికీ ఆశ్చర్యం కలిగించలేదు. ఇది ఈ రాజీనామాకథ' "పులి, పుల్ల" అన్న మాదిరిగా వుంది.

గవర్నరుతో శ్రీ చొక్కారావు సమావేశం

హైదరాబాదు, మే 17: వ్యవసాయ మంత్రి శ్రీ జె. చొక్కారావు నిన్న మధ్యాహ్నం రాజభవనంలో గవర్నరు శ్రీమతి శారదా ముఖర్జీని కలుసుకున్నారు.

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

న్యూఢిల్లీ, మే 17: మణిపూర్ రాష్ట్రపతి పాలనక్రిందికి వచ్చింది. శాసనసభను సస్పెండ్ ఏనిమేషన్‌లో ఉంచారు.

గవర్నరు నివేదిక అందగానే రాష్ట్రపతి శ్రీ బి. డి. జత్తి సోమవారం నాడు రాష్ట్రపతి పాలన విధించే ప్రభావంపై సంతకం చేశారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి అస్థిరంగా తయారైందని, పరిపాలన కుదుట పడేదాకా ప్రత్యామ్నాయ మంత్రివర్గం ఏర్పాటు చేయడం సాధ్యపడదని గవర్నరు శ్రీ ఎల్. పి. సింగ్ తమ నివేదికలో పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు పార్టీ తీరాయించిన సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ దోరేంద్ర సింగ్ రాజీనామా ఇవ్వడం వల్ల ఇలా రాష్ట్రపతి పాలన విధించాల్సి వచ్చింది.

పార్టీని బలహీనపరచే ఏపనీ చేయను: చరణ్

న్యూఢిల్లీ, మే 17: జనతాపార్టీని బలహీనపరిచే ఏపనీ తాము చేయమని దేశీయాంగ మంత్రి శ్రీ చరణ్‌సింగ్ సోమవారంనాడు ప్రజలకు హామీ ఇచ్చారు.

రాష్ట్ర శాసన సభలకు జరుగనున్న ఎన్నికలకు పార్టీ అభ్యర్థుల ఎంపికలో తమపాత్ర గురించి నిరాధారమైన, దుర్భలతతోకూడిన వార్తలను కొన్ని పత్రికలు ప్రచురించాయని ఒక ప్రకటనలో ఆయన తెలియ చేశారు. ప్రధానమంత్రితో తమకు గల సంబంధాలను గురించి కూడా కొన్ని ఆరోపణలుచేశాయన్నారు. "మా ఉభయుల మధ్య ఏవిధమైన అభిప్రాయ భేదాలు లేవని ప్రధాని ఇంతకుముందే స్పష్టం చేశారు. ప్రధానితోతో పాటుగా మాటా డారని, సహరాష్ట్రాలలోనూ పార్టీ అభ్యర్థుల ఎన్నికలో నేరు పరిశీలకుడుగా ఉండదలచానని వెలువడిన వార్తలు నిరాధారమని ఖండించారు.

"పత్రికలు ఇటీవల తమకు లభించిన స్వేచ్ఛతో సత్యాసత్యాలను తెలుసుకోకుండా ప్రచురించిన ఈ వార్తలను గురించి నేనంతగా పట్టించుకోదలచలేదు.

"1968 నుంచి జనతాపార్టీ ఏర్పాటు జరిగేదాకా, చాలాసార్లు ఒక్కడినే ఎంతో కృషి చేశాను. ఇప్పుడు పార్టీ ని బలహీనపరిచే పని ఏదీ చేయనని హామీ ఇస్తున్నాను" అని ఆ ప్రకటనలో తెలియ చేశారు.

ప్రొ॥ ఎస్. వి. అశ్వత్థ నారాయణకు అవార్డు

బొంబాయి, మే 17: ప్రొ. ఎస్. వి. అశ్వత్థ నారాయణకు ఎస్. ఐ. ఇ. పౌండేషన్ అవార్డును యిక్కడ ప్రకటించారు. ఆయనకు రు. 25 వేలు బహుమతిగాయిస్తారు.

విజ్ఞానశాస్త్ర, పారిశ్రామిక, సాంకేతిక, శాస్త్ర రంగాలలో అవార్డులు ప్రకటింపబడిన నలుగురిలో శ్రీ నారాయణ ఒకరు.

నక్సలైట్‌ల మృతులపై న్యాయ విచారణ: కేంద్రానికి విజ్ఞప్తి

శ్రీ తార్కుండే సంఘం తాత్కాలిక నివేదిక వివరాలు

(ఆంధ్రపత్రికప్రతినిధి)

న్యూఢిల్లీ, మే 17: ఆంధ్రప్రదేశ్‌లో పోలీసులతో పోరాటాలలో సంభవించినట్లు చెప్పబడుతున్న 'నక్సలైట్‌ల మృతుల' గురించి న్యాయ విచారణ జరిపించవలసిందిగా శ్రీ వి. ఎం. తార్కుండే సంఘం కేంద్రాన్ని కోరింది.

ఎమర్జెన్సీలో ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్‌ల మృతులకు సంబంధించిన సాక్ష్యాలను సేకరించేందుకు 9 మంది సభ్యులు గల శ్రీ తార్కుండే సంఘమును శ్రీ జయప్రకాశ్ నారాయణ ఏర్పాటు చేశారు.

శ్రీ తార్కుండే బొంబాయి హైకోర్టులో ఇడిగా పనిచేసి రిటైరయ్యారు. ఏరి సంఘం పౌర హక్కుల సంఘం. ఇందులో ఒకప్పు మాజీ ముఖ్యమంత్రి శ్రీభాభ కృష్ణ చౌదరి, ప్రముఖ తెలుగు కవి శ్రీ కాలోజి నారాయణరావు, హిందూస్థాన్ టైమ్స్ మాజీ ఎడిటరు శ్రీ ఐ. జి. పటేల్, శ్రీ బల్వంతరెడ్డి (హైదరాబాదు) వున్నారు.

శ్రీ తార్కుండే సోమవారం యిక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన ప్రకటనను బట్టి, కోర్టు ఆదేశాలున్న వివిధ కేసులలో ముద్దాయిలు చేసిన ప్రకటనలను బట్టి చూస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఎమర్జెన్సీలో పోలీసులతో జరిపిన పోరాటాలలో దాదాపు 77మందిని చంపివేసినట్లు అంచనా వేశామని చెప్పారు.

"విచారణ సంఘాల చట్టం ప్రకారం, న్యాయవిచారణ జరిపించడానికి నక్సలైట్‌ల మృతుల విషయంలో ప్రాతిపదిక కేసువుంది. "పోలీసులతో పోరాటాలని" చెప్పబడేవి పట్టి బూటకపు పోరాటాలు. హత్యలు చాలా క్రూరంగా జరిగాయి" అని శ్రీ తార్కుండే చెప్పారు.

మొత్తం 10 మంది చంపివేయ బడినట్లు చెప్పబడుతున్న మూడు "పోరాటాల"కు సంబంధించిన తాత్కాలిక నివేదికను ఆయన విడుదల చేశారు.

తాత్కాలిక నివేదికను సమర్పించడానికి తాము బుధవారం దేశీయాంగ మంత్రి శ్రీ చరణ్‌సింగ్‌ను కలుసుకుంటామనీ, పోలీసులతో జరిగినట్లు చెప్పబడే మూడు పోరాటాల గురించిన సాక్ష్యాలను సేకరించగలిగామని, ఇద్దరు పోరులు చనిపోయిన మూడవ పోరాటాన్ని గురించిన అధికార నివేదికల విషయంలో తీవ్రమైన అనుమానాలకు అవకాశమిచ్చే విధంగా సాక్ష్యాలు వున్నాయని శ్రీ తార్కుండే విలేకరులకు చెప్పారు.

నక్సలైట్‌ల హత్యలతో సంబంధము వున్న పోలీసు అధికారుల పేర్లు, వారినిగురించి కమిటీ ముందు సాక్ష్యమిచ్చిన వారిపేర్లు తమ వద్ద వున్నాయనీ, అయితే న్యాయ విచారణ బాగా జరుగాలి గనుక వారి పేరను వెల్లడించలేమని ఆయన అన్నారు. అయితే ఆ పేర్లను దేశీయాంగ మంత్రికి నివేదిస్తున్నామన్నారు. నక్సలైట్‌ల మృతులలో ఉన్నత స్థాయి రాజకీయ నేతలకు సంబంధము వున్నట్లు అనుమానించడానికి ఆధారము వుందన్నారు.

"నిర్దాక్షిణ్యంగా, క్రూరంగా పోరులను చంపడం జరిగిందని, ఈ చెప్పబడే "పోరాటాల" జరుగనేదేదని న్యాయ విచారణలో తేలితే, ఈ హత్యలకు సంబంధించిన అధికారులను విచారించి శిక్షించడం జరుగుతుంది. హత్యలు ఋజువయితే మంత్రి వర్గం సమష్టి బాధ్యతను, మంత్రివర్గ నాయకుని బాధ్యతను పూర్తిగా గమనంలోకి తీసుకోవడం జరుగుతుంది. కొద్ది మంది జూనియర్ పోలీసు అధికారులపై బలవంతంగా నిందమోపి, హత్యలను నక్సలైట్‌లను అణచివేయడం అంటూ జరిగింది. నక్సలైట్‌లను అణచివేయడానికి మేము ఇష్టపడుతున్నట్టు శ్రీ వెంగళరావు పలుమార్లు చెప్పుకున్నారు." అని తాత్కాలిక నివేదికలో పేర్కొనబడింది.

సాక్ష్యమిచ్చిన వారిని బెదిరించేందుకు పోలీసులు ప్రయత్నిస్తారని, వారికి హాని చేస్తారనే భయంతో ఆ సాక్ష్యులకు భద్రత వుండేటు గూడవలసిందిగా తమ కమిటీ దేశీయాంగ మంత్రిని కోరిందని శ్రీ తార్కుండే చెప్పారు. రాష్ట్ర ప్రజల నిర్బంధంగా ముందుకు వచ్చి, తెలియని సరళాల గురించి తమకు తెలిసింది బహిరంగముగానే చెప్పవలసిందిగాను, అదిధంగా యితరులకు ధైర్యము చేకూర్చవలసిందిగాను ఆయన విజ్ఞప్తి చేశారు.

విచారణ సంఘాలు

ముర్రార్జీ ప్రకటన

న్యూఢిల్లీ, మే 17: ఎమర్జెన్సీలో జరిగిన అత్యాచారాల గురించి విచారణ జరిపేందుకు న్యాయమూర్తి శ్రీ జె. సి. షా అధ్యక్షతన విచారణ సంఘాన్ని నియమించినట్లు ప్రధాని శ్రీ ముర్రార్జీ సోమవారం పత్రికా విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

అన్ని రకాల చిన్న చిన్న కేసుల గురించి గాక, అత్యాచారాలకు సంబంధించిన పెద్ద సందర్భాలను గురించి విచారణ సంఘం విచారణ జరుపాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని శ్రీ ముర్రార్జీ చెప్పారు.

దేశీయాంగశాఖలో యిందుకు సంబంధించిన అధికారులతో న్యాయమూర్తి శ్రీ షా చర్చలు జరిపారు. తరువాత, అత్యాచారాలకు సంబంధించిన నిర్దిష్టమైన కొన్ని కేసులను గురించి విచారణ జరిపేందుకు విడి సంఘాలను నియమించాలనే ప్రతిపాదన చేయడం జరిగింది.

ఆర్థిక వ్యవస్థ గతిని గమనాన్ని మార్చాలని జనతాప్రభుత్వం దీక్ష

సమస్యలను మాయంచేసే మంత్రదండం లేదని ప్రధాని హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 17: ఆర్థిక విధానం గతిని, గమనాన్ని తమ ప్రభుత్వం పూర్తిగా మార్చేస్తుందని ప్రధానమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ చెప్పారు. క్రమమైన, వాస్తవమైన అభివృద్ధిని సాధించడానికిగాను ఆర్థిక విధానంలో గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వబడుతుందని ఆయన చెప్పారు.

ఇక్కడ ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, ధరల పెరుగుదలతో సహా ఆర్థిక రంగంలో అనేక సమస్య లున్నాయని, అయితే సమస్యలపరిష్కారానికి 'మంత్రదండాలు' లేవన్న విషయాన్ని తెలుసుకోవాలని ఆయన హెచ్చరించారు.

శిథిలాలు తొలగించనిదే నిర్మాణం ప్రారంభించడం సాధ్యంకాదు. గనుక ముందా పని చూడవలసి వున్నదని ఆయన చెప్పారు.

ధరలను అదుపు చేయడంతో సహా ఆర్థిక రంగంలోవున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం త్వరలోనే నిర్దిష్టమైన చర్యలను ప్రకటిస్తుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంలోనే ఒకప్పుడు మాజీ ప్రధాని శ్రీమతి గాంధి అన్నట్లే, ఈ సమస్యలను పరిష్కరించే మంత్రదండం ఏదీ లేదని ఆయన చెప్పారు.

ఈ సంవత్సరం ఏప్రిల్‌లో ధరల పెరుగుదల గత సంవత్సరం ఏప్రిల్‌లోంటే తక్కువగా వున్నదని ఆయన అన్నారు. ధరలను అరికట్టడానికి చాలా చర్యలు తీసుకున్నామని, ధరల తగ్గితేతప్ప ఈ చర్యల ఫలితం ఏమిటో తెలియదని, అయితే ధరలు వెంటనే తగ్గిపోతాయని తాము వాగ్దానం చెయ్యలేదని ఆయన అన్నారు.

కార్మిక రంగంలో అశాంతి పెచ్చుపెరిగిపోతోందన్న వార్తల గురించి ప్రస్తావిస్తూ, ఇదిగోరంతలను కొండంతలు చేసిన వార్తలని ఆయన వ్యాఖ్యానించారు.

భారతదేశానికి అణ్వాయుధాలను చేసే ఆలోచన లేదని మరోసారి స్పష్టం చేశారు. శాంతియుత ప్రయోజనాలకోసం అణుశక్తి ప్రయోగాలు, ప్రేలుడులు జరిగినట్లయితే అది బహిరంగంగానే జరుగుతుందని ఆయన అన్నారు.

పార్టీలో కీచులాటల గురించి ప్రస్తావిస్తూ, సమస్యలే ఇందుకు కారణమని ఆయన అన్నారు. హృదయాలు, మనసులు ఏకమవడానికి కొంతకాలం పడుతుందని, అయితే ఈ కీచులాటలవల్ల వచ్చిన ప్రమాదం ఏమీ లేదని ప్రధాని అన్నారు.

పార్టీమార్పిడులబిల్లుగురించిమాట్లాడుతూ ఇందుకుపున్న అవాంతరాలను ముందు తొలగించవలసివున్నదని ఆయన అన్నారు.

అమెరికా యురేనియంను తిరిగి సరఫరా చేయడానికి తనిఖీవంటి నిబంధనలు వున్నవిషయం తమకు తెలియదని ప్రధాని అన్నారు.

దేశీయాంగమంత్రి శ్రీ చరన్‌సింగ్ ఎన్నికల కమిషన్ పైభాగంనుంచి ఒక లేఖను తీసి వేయించారు అన్న వార్తల గురించి ప్రశ్నించగా ఆ ప్రశ్నలను శ్రీ మురార్జీ దాటవేశారు.

అధ్యక్షుడు కార్టర్ వ్రాసిన లేఖలో నిబంధనల ప్రస్తావన లేదన్నారు.

జనతాలో బి. ఎల్. డి. విలీనానికి సంబంధించిన పత్రాల గురించి ప్రశ్నించగా ఇప్పుడు ఆ లేఖ పైలులో వుండగా దానిని బయటికి తీశారుఅనడానికి ఆధారం ఏమిటని ప్రధాని ప్రశ్నించారు.

అత్యవసర పరిస్థితి అత్యాచారాలు, మారుతి, బన్సీలాల్ వ్యవహారాలపై సమాచారం సేకరించవలసి వున్నందున విచారణ ఆలస్యం అవుతోందని ఆయన చెప్పారు.

రాష్ట్ర శాసన సభలను రద్దు చేయడం ఇంతకుముందు చేసిన వాగ్దానానికి విరుద్ధం కాదా అని ప్రశ్నించగా ప్రధాని ఒప్పుకోలేదు. స్పీకర్కు తీర్పు వ్యతిరేకంగా ఇచ్చివుంటే శాసనసభల రద్దు జరిగేదికాదని ఆయన అన్నారు. ఆ రాష్ట్ర ప్రభుత్వాలు ఖజానాలు ఖాళీ చేశాయని, రిజర్వు బాంకుకు బాకీ పడ్డాయనీ శాసన సభల రద్దుకు ఇది కూడా ఒక కారణమని ఆయన అన్నారు.

రద్దుకు సంబంధించిన ప్రభావనంపై సంతకం చేయడానికి మొదట తాత్కాలిక రాష్ట్రపతి తిరస్కరించడం గురించి ప్రశ్నించగా లోపరహితమైన రాజ్యాంగాన్ని తయారు చేయడానికి పార్లమెంటులో మాకు మూడింట రెండు వంతుల మెజారిటీలేదు. మేము పోయే లోగా ఆ పని చేస్తాం" అని ఆయన అన్నారు.

తగిన సమయంలో మంత్రివర్గాన్ని విస్తరించగలమని చెప్పారు. ఈలోగా ఏ మంత్రీ 24 గంటలూ పని చేసి ఎవరికీ సహాయం చేయడంలేదని, ఏ మంత్రికన్నా కూడా తామే ఎక్కువ కష్టపడుతున్నామని ఆయన చెప్పారు.

శ్రీమతి గాంధిపై నిక్సన్ ఆరోపణ గురించి ప్రశ్నించగా, 'అది అప్పుడు కథ' అని ఆయన అన్నారు.

దాని గురించి దర్యాప్తు జరపాలనే మాచన గురించి ప్రస్తావిస్తూ "శ్రీమతి గాంధి చేసిన ప్రతి పనీ చెడ్డ పని అని మేము అనడంలేదు" అని ఆయన సమాధాన మిచ్చారు.

శ్రీ సిద్ధార్థ శంకరరాయ్ ప్రభృతులు తమను కలుసుకో లేదని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

వేయబోయే పన్నుల గురించి ఎన్నికలను ముందు జనానికి తెలియకూడదనే ఉద్దేశ్యంతోనే బడ్జెట్ సమావేశాన్ని వాయిదా వేశారన్న వాదాన్ని ప్రధాని త్రోసి పుచ్చుతూ ఉద్దేశాలు ఎందుకు అంటకడతారు?" అని ప్రశ్నించారు.

స్మగ్లర్ల గురించి ప్రస్తావిస్తూ, జె. పి. వద్ద ప్రమాణాలు చేసినవారంతా తమను కలిసి, స్మగ్లింగ్ నిరోధంలో సహాయపడతామని హామీ ఇచ్చారని, వారే విధమైన రాయితీలు అడగలేదని ఆయన చెప్పారు.

విదేశాలనుంచి డబ్బు తీసుకునే రాజకీయ పక్షాల జాబితాను ప్రచురిస్తామని శ్రీమతి గాంధి చెప్పారుకదా ఆ జాబితాను మీరు ప్రచురిస్తారా అని అడగగా 'ఆమెనే ప్రచురించి వరువున్నట్టం దావాలు ఎదుర్కోమనండి. అన్న కటిన చర్యలు తీసుకున్నప్పుడే ఆ జాబితా ప్రచురించడానికి ఆమెకు అడ్డు ఏమి వచ్చింది అని ఆయన అన్నారు.

మరో పది ఏండ్లు జీవించ గలనని జయప్రకాశ్ ధైర్యం

సియాటిల్, మే 17: "మరో 10 సంవత్సరాలు బ్రతికే బలం పుంజుకుంటూనే ఆశ ఇప్పుడు కలుగుతోంది" అని శ్రీ జయప్రకాశ్ నారాయణ అన్నారు.

శ్రీ జయప్రకాశ్ ఆదివారంనాడు అనుమతి వదలి 75 నిముషాలసేపు కారులో ఇక్కడి రమనీయమైన ప్రకృతి దృశ్యాలు చూసి వచ్చారు. ఆనుమతికి తిరిగి వచ్చిన అనంతరం భారత్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఇంకా బలహీనంగానే వున్నాడని,అయితే ఇక్కడికి వచ్చినప్పటికన్నా ఇప్పుడు బాగున్నదని ఆయన చెప్పారు.

శ్రీ జయప్రకాశ్ బుధవారంనాడు ఇక్కడి నుంచి స్వదేశానికి బయలుదేరుతున్నారు. భారత్ చేరాక బొంబాయి జస్లోక్ ఆసుపత్రికి వెళ్ళి, ఆరోగ్యం మెరుగయ్యేదాకా అక్కడ వుంటామని ఆయన చెప్పారు. ఆ తరువాత బొంబాయిలో ఒక స్నేహితుడి ఇంటికి వెళతామని, బహుశ అక్కడి 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' భవనంలో వుండవచ్చునని ఆయన తెలిపారు.

శ్రీ జయప్రకాశ్ మంగళవారంనాడు న్యూయార్క్‌కు బయలుదేరుతున్నారు.

శ్రీ జయప్రకాశ్ ఆదివారంనాడు కారులో నగరంలోకి వెళ్లివచ్చినప్పుడు ఆయనతోపాటు భారత రాయబారి శ్రీ కేవల్‌సింగ్ కూడా వున్నారు.

భారతదేశంలోను, ప్రపంచంలోను మానవ హక్కులను, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి పాటుబడినందుకుగాను, ప్రజాస్వామ్యవాదులైన భారతీయుల వ్యవస్థ శ్రీ జయప్రకాశ్‌కు ఒక ఫలకాన్ని అందజేసింది.

ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడంతో పూర్తి విప్లవంలో మొదటి దశ పూర్తయిన దని అయితే ఇంకా జరుగవలసినది ఎంతో వున్నదని శ్రీ జయప్రకాశ్ ఈ వ్యవస్థ సభ్యులతో అన్నట్లు తెలుస్తోంది.

వాతావరణము

హైదరాబాదు, మే 17 నగరంలో నివ్వటి వాతావరణ వివరాలు.

గరిష్ఠ ఉష్ణోగ్రత	38	సెం.
కనిష్ఠ ఉష్ణోగ్రత	25	సెం.
గాలిలో తేమ	23	శాతం

కడపలో ముసుగు మనుషులచే వ్యాపారి ఇల్లు దోపిడి

కడప, మే 17: ఇక్కడ ఆదివారంరాత్రి 10 మంది ముసుగు మనుషుల ముఠా, బి. పి. గురివిరెడ్డి అనే వ్యాపారి ఇంటిలోపడి రు. 11500 విలువ మేరకు బంగారు నగలు, చేతి గడియారాలు, నగదు దోచుకుపోయింది.

కత్తులు, చేతి గొడ్డళ్ళతో వచ్చిన ఈ ముసుగు మనుషులు తమిళంలో మాట్లాడారట. ఖాకీ చొక్కాలు ధరించారని, దోపిడీలు కట్టారని తెలుస్తున్నది.

దోపిడీ సందర్భంగా ముసుగు మనుషులు జరిపిన దాడిలో గురివిరెడ్డి, ఆయన ఇంటిలోని మరొకరు గాయపడ్డారు.

హైదరాబాద్‌కు ప్రధానిరాక

పేరు మార్పు

ప్రకాశం జిల్లా, ఒంగోలు తాలూకా, ఒంగోలు పట్టణంలో బాలాజీరావుపేట 11 వ లైనులో ఇం. నెం. 10.2.2 (1), (మరీదువద్ద)లో నివసిస్తూ, 21 సం.ల వయస్సు కలిగి, శ్రీ చల్లపూర్ణ మరి భార్యగా వరప్రసాద్‌గారి భార్యనైన వనమర్తి పిచ్చమ్మ అను పేరుగల నేను నా ప్రస్తుత పేరును "వనమర్తి ఉషారాణి"గా మార్చుకొను చున్నానని ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయుడమైంది. వనమర్తి పిచ్చమ్మ.

నా వె ను

మీనం ఒక సంవత్సరము : అనుభవం కలిగిన ఆటోమొబైల్ ఇంజినీర్ (L. A. E.) మర్యాదపూర్వ సూపర్ వైజరుగా నా వెను. వెంటనే అర్హులు సంప్రదించగలరు.

పద్మజా కమ్యూనియల్ కార్పొరేషన్,
పోస్టు బాక్సు నెం. 709
విజయవాడ—10.

RAJASTHAN STATE LOTTERIES

FIRST PRIZE **Rs. 2,00,000** 67th DRAW 22.5.77

13—5—77 నాడు జరిగిన లైసెన్సీ డ్రా ఫలితాలు.

మొదటి బహుమతి (6) రూ. 400 ఒక్కింటికి.

ఎ— 156384	బి— 244780	సి— 138463
డి— 165558	ఇ— 210451	ఎఫ్— 168257

డ్యూప్లికేట్ బహుమతులు (60) రూ. 25—ఒక్కింటికి.

అన్ని సీరీస్‌లో ఈక్రింది నంబర్లు గల టిక్కెట్లు.

210981	243076	217432	123227	229581
216371	139912	141332	187951	202653

డైరక్టరు, స్మాల్ సేవింగ్స్ లండ్ స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూర్.

ప్రొద్దుటూరు సంగీతనాటక అకాడమి ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించిన నాటిక, నాటిక ఏకపాత్రాభినయ పోటీలలో ఉత్తమ నాటక ప్రదర్శనకు బహుమతి పొందిన అనంతపురం ప్రగతి ఆర్ట్స్ బృందం.

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు

ఎం. జె. రోడ్, హైదరాబాద్.

టెండరు నోటీసునకు సవరణ

సవరణలేమ్ :

1. "ఏలూరునందు 39 ఇ. డబ్ల్యు. ఎస్. గృహముల నిర్మాణం—గ్రూపు—I"
2. "ఏలూరునందు 44 ఇ. డబ్ల్యు. ఎస్. గృహముల నిర్మాణం—గ్రూపు—II"

చిట్ టెండరునోటీసు నెం. 15/హెచ్. ఇ. II/76—77, తేది 14—3—77 పకు పాక్షికంగా సవరిస్తూ ఈ దిగువ సవరణలు జారీ చేయడమైనది.

1. టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేది: 17—6—77 (సా. 3—00 గంటలవరకు)
2. టెండరు షెడ్యూళ్ళ సప్లై : 6—6—77 నుండి 8—6—77 వరకు.
3. టెండరు షెడ్యూళ్ళ సప్లైకు దరఖాస్తులు అందుకొను ఆఖరు తేది: 4—6—77

ఒరిజినల్ టెండరు నోటీసులో తెలిపిన ఇతర షరతులలో ఎట్టి మార్పులేదు.

(సం) పి. వి. ప్రభాకరరావు,
హౌసింగ్ ఇంజినీరు—II,
ఏ. పి. హౌసింగ్ బోర్డు, హైదరాబాదు — 500001.

తమిళనాడు జిల్లాలలో వేరుశనగ రవాణా స్వేచ్ఛ

మద్రాసు, మే 15 : రాష్ట్రంలో జిల్లాల మధ్య వేరుశనగనూ, వేరుశనగ రవాణాకు సంబంధించి రోజుల తరబడి అమలైన స్థితి తర్వాత శుక్రవారంనాడు రాష్ట్ర పౌరసరఫరా శాఖాధికారులు జిల్లాల మధ్య స్వేచ్ఛగా రవాణాలు నిరాటంకంగా జరుపుకొనవచ్చునని వివరించారు.

ఈ నివేదికలో తమిళనాడు తోటల్లో పండ్రాసులో సరఫరా పరిస్థితి మెరుగవుతుందని ఆశించబడుతోంది. మిట్టిటి నుండి స్థానిక నివేదికలో ఒక మెరుగు పరిస్థితి కనిపిస్తున్నది.

వారాంతంలో రెండు రోజుల పాటు కొనుగోలుదార్లు, అమ్మకందారుల్లో కూడా ఇదివరకు లేకుండా ఉన్నందున పెద్ద మార్పేమీ మార్కెట్లు స్థంభించుకు పోయింది. బుధవారంనాడు ఉత్తర ఆర్కాటు జిల్లా కేంద్రాల నుండి కొంత వరకే సరుకులోకి వచ్చింది. 114 క్వింటాల్స్ మూట 895 900 రేటుమీద చేతులు మారింది. గురువారం 900 రేటు మీద 75—80 క్వింటాల్స్ మూట అమ్మకం జరిగింది. అదే పొయాంత్రం 910 రేటు మీద 30 క్వింటాల్సు అమ్ముడు పోయినాయి. శుక్రవారం 900 రేటుకు 57 క్వింటాల్సు అమ్ముడు పోయినాయి. శనివారం మధ్యాహ్నం రేటు 900 ఉంది.

ఇక వేరుపెసలు— స్థానిక పెద్ద పెసలకి రోజా సగటున 50 టన్నులు వస్తాయి. రేటు 80 కి.జి.లు బస్తా 350 రూపాయలుంది. ఎక్కువగా కమిషన్ వ్యాపారులే కొన్నారు.

దక్షిణ ఆర్కాటు, ఉత్తర ఆర్కాటు జిల్లాలలో అక్కడికక్కడ అమ్మకాలు జరిగే కేంద్రాల్లో వేరుపెసలకాయలు వారాంతంలో రోజుకు 450 — 500 టన్నులు వరకువచ్చాయి. ఆతరువాత 250—257కు పడిపోయాయి.

ఇక రేట్ల విషయానికి వస్తే 80కి.జి.ల బస్తా సోమవారం 335—340, అది, బుధవారం వాడు 345 ఉంది. శుక్రవారం వాటికి 345—350 వరకు ఉంది. వివిధ కేంద్రాల్లోనూ ఎక్కువగా మధ్య తరగతి రకమునకే కొన్నారు.

మార్కెట్ ధరలు

మద్రాసు, మే 16

బియ్యం : వెల్లూరు 75 కిలోలు సాధారణ రు. 190 నుంచి 200, కొత్తవి రు. 155 నుండి 160, ఐయ క్వింటాల్ రు. 175 పొన్ని (75 కిలోలు) రు. 155 నుండి 160.

ఉప్పుడు బియ్యం:

ఐయ క్వింటాలు	155—160
పొన్ని 75 కి.	180
కార్ 75 కి.	125—130
శనగలు క్వింటాలు	190—195
శనగపప్పు క్వింటాలు	239—375
విల్లర ధర కిలో	2.40—2.50
బటానీలు క్వింటాలు	205—210
బటానీ పప్పు క్వింటాలు	195—200
కందులు యు. పి. గొంత క్వింటాలు ప్లైన్	300
కందిపప్పు 90 కిలోలు	305—345
చిల్లర ధర కిలో	3.80—4.00
మినుములు (క్వింటాల్) విజయవాడ	300
జంగాన్	300
మినుముపప్పు 90 కిలోలు	300—320
చిల్లర ధర కిలో	3.60
పెసలు క్వింటాలు (పరంగల్)	235
జంగాన్	250
పెసరపప్పు 90 కిలోలు	240—250
చిల్లర ధర కిలో	3.00
మిర్చి క్వింటాల్ వోడ్	580—740
పొరి	570—640
చిల్లర ధర కిలో	7.00—8.00
ధనియాలు గుంటూరు క్వింటాలు	680—710
చిల్లర ధర కిలో	7.50
వెల్లుల్లి క్వింటాలు పెద్దవి	190—200
చిన్నవి	160—170
చిల్లర ధర కిలో	2.50—3.00
చింతపండు క్వింటాల్	
1976 ఫైనల్	520—530
మొదటి రకం	500—510
రెండవ రకం	470—490
1977 మొదటి రకం	360—400
రెండవ రకం	250—300
చిల్లర ధర కిలో	3.00—5.50
బెల్లం క్వింటాలు ఫైనల్	210—220
మొదటి రకం	200—210
రెండవ రకం	180—190
చిల్లర ధర కిలో	1.80—2.40
కుంకుడుకాయలు క్వింటాలు	190
చిల్లర ధర కిలో	2.40
పసుపు (క్వింటాల్) సేలం	650
ఈరోడ్	570 - 600
చిల్లర ధర కిలో	7.50

రైళ్ల రాకపోకలు

హైదరాబాదు

	పోక	రాక
విజయవాడ పసెంజర్	6.25	22.15
పుర్లీ నైజాబాద్ పసెంజరు	6.55	18.50
రాయచూర్ పసెంజరు	8.25	08.45
గుంటూర్ పసెంజర్	9.15	17.10
గోల్కొండ ఎక్స్‌ప్రెస్	14.00	13.05
మద్రాసు ఎక్స్‌ప్రెస్	16.30	7.55
విజయవాడ పసెంజర్	17.15	10.20
గూడూరు పసెంజర్	18.25	20.10
గోదావరి ఎక్స్‌ప్రెస్	19.10	6.15
దక్షిణ ఎక్స్‌ప్రెస్	21.00	5.45
కాంబాలు ఎక్స్‌ప్రెస్	21.35	5.05
పుర్లీ నైజాబాద్ పసెంజరు	23.05	10.10

సికింద్రాబాదు

బ్రాడ్‌గేజి	పోక	రాక
కృష్ణా ఎక్స్‌ప్రెస్	6.50	20.10
విజయవాడ పసెంజర్	7.25	20.50
రాయచూర్ పసెంజర్	7.40	9.35
కాజీపేట లింక్ ఎక్స్‌ప్రెస్	8.30	15.45
పోక : మంగళ, శని		
రాక : సోమ, గురు)		
రాగనూర్ పసెంజర్	10.15	16.10
ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్	13.45	5.50
(పోక ఆది, బుధ.)		
(రాక బుధ, శని.)		
గోల్కొండ ఎక్స్‌ప్రెస్	14.35	12.35
కృష్ణా ఎక్స్‌ప్రెస్	17.05	7.10
కాకతీయ ఎక్స్‌ప్రెస్	17.35	9.30
గూడూరు పసెంజర్	17.40	21.10
విజయవాడ పసెంజరు	18.10	9.10
గోదావరి ఎక్స్‌ప్రెస్	19.45	5.30
గౌతమి ఎక్స్‌ప్రెస్	20.55	6.15
దక్షిణ ఎక్స్‌ప్రెస్	22.00	4.55
పుర్లీ నైజాబాద్ పా.	22.15	11.10

మీటరుగేజి	పోక	రాక
దోణాచలం పసెంజర్	6.00	20.40
మున్నూర్ పసెంజర్	6.15	21.55
మహబూబ్‌నగర్ పా.	8.40	18.10
రాజమాబాదు పసెం	10.35	15.15
వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	15.35	8.50
తిమ్మర్ పసెంజరు	15.50	11.25
అజంతా ఎక్స్‌ప్రెస్	19.15	10.05
మున్నూర్ పసెంజరు	21.40	4.30
బెంగుళూరు ఎక్స్‌ప్రెస్	21.30	5.20

కాచిగూడ

మున్నూర్ పసెంజర్	5.35	22.45
దోణాచలం పసెంజర్	6.19	20.00
మహబూబ్‌నగర్ పసెంజరు	8.05	17.50
అజ్మీర్ పసెంజరు	15.10	12.05
వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	15.52	8.29
కర్నూలు పసెంజరు	16.40	10.20
అజంతా ఎక్స్‌ప్రెస్	18.35	10.50
మున్నూర్ పసెంజరు	20.55	5.10
బెంగుళూరు ఎక్స్‌ప్రెస్	21.54	4.40

క్రీడారంగం

థాయ్‌లాండ్‌పై పాకిస్తాన్ జటుకు ఘన విజయం

కౌలాలంపూర్, మే 16: ఇక్కడ జరుగుతున్న ప్రపంచ జూనియర్ హాకీ పోటీలలో గ్రూప్ 'బి'లో పాకిస్తాన్, ఇండోనీసియాపై 19—0 గోలులతో అఖండ విజయం సాధించింది. మరో పోటీలో మలేసియా, థాయ్‌లాండ్‌ను 3—0 గోలులతో వోడించింది.

గ్రూప్ 'ఎ'లో భారత్, బంగ్లాదేశ్‌పై 5—0 స్కోరుతో గెలుపొందింది.

హర్యానా, పంజాబ్ జట్లకు మిని బాస్కెట్‌బాల్ ఛాంపియన్ షిప్‌లు

పనాజి, మే 16: 5 వ అఖిల భారత మిని బాస్కెట్ బాల్ పోటీలలో బాలుర ఫైనల్‌లో హర్యానా జట్టు పంజాబ్ జట్టును 28—27 స్కోరుతో వోడించి చాంపియన్‌షిప్ గెలుచుకొంది.

బాలికల విభాగంలో పంజాబ్, మహారాష్ట్రపై 25—14 పాయింట్లతో గెలుపొంది చాంపియన్‌షిప్ కైవశం చేసుకొంది.

ఆంధ్రప్రదేశ్ బాల బాలికల జట్టుకు టూర్నమెంట్‌లో మూడవస్థానం లభించింది.

జిమ్మీ కానర్స్‌కు ప్రపంచ టెన్నిస్ సింగిల్స్ టైటిల్

డల్లాస్, మే 16: ఆదివారంతో ముగిసిన ప్రపంచ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో అమెరికా ఆటగాడు జిమ్మీ కానర్స్ తన తోటి ఆటగాడు డిక్స్టాక్‌టన్ (అమెరికా)ను 6—7, 6—1, 6—4, 6—3 స్కోరుతో వోడించి సింగిల్స్ టైటిల్ హస్తగతం చేసుకొన్నాడు.

వీరిరువురిమధ్య పోటీ 3 గంటలపాటు జరిగింది. కానర్స్ సర్వీసు ధాటిగా చేయటంతో విజయం అతనిని వరించ అయింది.

శ్రీలంకపై హాంగ్‌కాంగ్ విజయం

కౌలాలంపూర్, మే 16 : ప్రపంచ కప్ కొరకు జరుగుతున్న ఆసియా—ఓసినియా హాకీ పోటీలో హాంగ్‌కాంగ్, శ్రీలంక జట్టును 5—1 గోలులతో వోడించింది.

ప్రథమార్థంలో శ్రీలంక ఒకగోలు ఆధిక్యతతో వుంది.

ప్రేక్షకులు క్రీడాస్థలంలోకి చొచ్చుకురావటంతో క్వార్టర్ ఫైనల్ పోటీరద్దు

కోజికోడ్, మే 16 : సేట్ నాగ్‌జీ స్మారక ఫుట్‌బాల్‌లో ఆదివారం గత రన్నర్లు ఆంధ్ర ఎలెవన్, జెంపి స్పోర్ట్స్ క్లబ్ (గోవా) జట్ల మధ్య జరిగిన క్వార్టర్ ఫైనల్‌లో ఇంకా పది నిముషాలలో ఆట ముగియబోతున్నదనగా ప్రేక్షకులు క్రీడాస్థలాన్ని ముట్టడించడంతో ఆట రద్దు అయింది. అప్పటికి ఇరు జట్లు చెరి రెండు గోలులు చేశాయి.

నదరన్ గాలరీలోని కొంతమంది ప్రేక్షకులు ఆంధ్రజట్టుకు అనుకూలంగా సాట్ కిక్ ఇవ్వకపోవటంతో ఆగ్రహోదేశులై క్రీడా స్థలంలోకి చొచ్చుకువచ్చారు. అంపైర్ జహూలుద్దీన్, లైన్ రిఫరీలు రమణ్, జనార్దనన్‌లను కర్రలతో కొట్టారు. వారు ముగ్గురికి తీవ్రంగా గాయాలవటంతో అంబులెన్స్‌లో ఆస్పత్రికి తీసుకువెళ్ళారు. ప్రేక్షకులు అప్పటికీ కూడా వూరుకోకుండా అంబులెన్స్ మీద రాళ్ళు రువ్వారు.

శ్రీ చంద్రశేఖర్ అజాద్ కబాడీ పోటీల తేదీలమార్పు

హైదరాబాదు, మే 16 : మే 19 నుండి 20 వరకు స్థానిక గోషా మహల్ స్టేడియంలో జరుగవలసియున్న శ్రీ చంద్రశేఖర్ అజాద్ స్మారక అఖిలభారత కబాడీ పోటీలు వాయిదా పడినాయని నిర్వహణ సంఘాధ్యక్షుడు శ్రీ బి. కృష్ణ తెలియజేస్తున్నారు. భారత అమెచూర్ కబాడీ సమాఖ్య ఆదేశాల మేరకు ఈ పోటీలు వాయిదాపడినాయని, తిరిగి ఈ పోటీలు జూన్ 2 నుండి 5 వరకు జరుపబడుతాయని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ కోకో టోర్నమెంట్ ప్రారంభం

ఏలూరు, మే 16: ఆంధ్రప్రదేశ్ కోకో చాంపియన్ షిప్ పోటీలకు పశ్చిమ గోదావరి జిల్లా జడ్జి శ్రీ సి. ఎల్. నరసింహారావు శనివారం ఉదయం ప్రారంభోత్సవం చేశారు. జిల్లా క్రీడామండలి కార్యదర్శి శ్రీ ఇ. రామచంద్రన్ అధ్యక్షత వహించారు. హైదరాబాద్, పశ్చిమ గోదావరి, కృష్ణా, ప్రకాశం, గుంటూరు నెల్లూరు, కడప జిల్లాల జట్లు ఈ పోటీలలో పాల్గొంటున్నాయి. (వ్రం. వి.)

జనతాపార్టీలో కల్లోలం అదుపు: ఫిలూ మోడీ సూచన

న్యూఢిల్లీ, మే 15 : జనతాపార్టీలో అంతర్గత కల్లోలాన్ని అణచివేయడానికి ఉత్సాహపరంగా అవసరమైన బయటివారు పార్టీ కార్యకలాపాల్లో పిల్లనేట్లు మాడాలని జనతాపార్టీ నాయకుడు శ్రీ ఫీలూ మోడీ విన్న సూచించారు.

ఢిల్లీ దూరదర్శన్‌లో విస్తృతి ప్రసారమైన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, జనతాపార్టీ విజయం వ్యక్తుల విజయం కాదని, ఒక ఉద్దేశ్యం యొక్క విజయమని ఆయన చెప్పారు. జనతాపార్టీలోని భాగస్వామ్య పక్షాల్లో దేనితోను సంబంధం లేని లక్షలాది ప్రజల పార్టీ విజయంలో ఎంతో ఉత్సాహం పొందారని, వారిని పార్టీలోకి తీసుకుంటే అంతరంగిక కల్లోలంలో అత్యధికభాగం తుడిచిపెట్టుటకు పాటుందని ఆయన పేర్కొన్నారు.

జనతాపార్టీలోని భాగస్వామ్య పక్షాలు మొదట తమ పాత వ్యక్తిత్వాలను మర్చి పోవాలని శ్రీ మోడీ కోరారు. మంత్రి వర్గంలోను, సంస్థలోను ప్రాతినిధ్యానికి సంబంధించి భాగస్వామ్య పక్షాల మధ్య కోటాపద్ధతి గురించి ప్రస్తావించగా, కోటా పద్ధతి కొనసాగింపునకు తాను వ్యతిరేకులమని ఆయన జవాబిచ్చారు.

పార్టీలో భావస్వాతంత్ర్యంలేమి గురించిన ప్రశ్నకు జవాబిస్తూ, దైనందిన ప్రాతిపదికపై కలసి కూర్చుని పని చేయడానికి ఆటంకి ఒకరినొకరు పరిచయం చేసుకోవడానికి కూడా వ్యవధి లేకపోయిందని, సంఘటనలు అంత త్వరత్వరగా జరిగి పోయాయని శ్రీ మోడీ తెలిపారు.

పార్టీ ఫిరాయింపులను గురించి ప్రస్తావిస్తూ, రాజ్యసభలో ఎగువ సభలో ఎన్నికయ్యేందుకు అవసరమైన శాసనాన్ని ప్రభుత్వం తీసుకురాదని శ్రీ మోడీ చెప్పారు. రాజ్యసభను ఎలా చేయాలో తెచ్చుకోవడానికి ఏరాజ్యంపుల అవసరం కావచ్చునని ఆయన అన్నారు. ఎలాంటివంకాలేని వ్యక్తిత్వం తీసుకలవారిని, అత్యవసర పరిస్థితి అత్యాచారాలతో ఏలాంటి సంబంధం లేనివారిని మాత్రమే పార్టీలోకి తీసుకోవాలని ఆయన చెప్పారు.

కాంగ్రెసును పరింత విచ్ఛిన్నం చేసే మనలను జనతాపార్టీ చేయరాదని కాంగ్రెస్‌లోనే వుండి విమర్శించేవారిని పార్టీలోకి తీసుకోకుండా ప్రోత్సహించ ఎన్నుకునే ఆయన సూచించారు.

పార్లమెంటులకు తిరిగి వెళ్ళాలనే వుందిగాని అందుకు తొందరపడడం లేదని శ్రీ మోడీ చెప్పారు. పార్టీ తన కుటిక్కెట్టిస్తే పోరాడతానని, అది స్వరాష్ట్రమైన గుజరాత్‌లో కానక్కర్లేదని ఎక్కడైనా ఫరవాలేదని ఆయన తెలిపారు.

లోకసభ ఎన్నికల్లో తమ పరాజయంపై ప్రజలకు జవాబిస్తూ, అవతల పనికి హామీలు ఎక్కువ కాబట్టి సవ్యంగా అయిన హామీలు అని ఆయన హామీ చేశారు. ఎన్నికల గురించి కోర్టులో దావా వేయడం ఉచితమైతే తనం ఆవుతుందని, ఎన్నికలో ఏదన్నాదారుణం జరిగితే అదివేరే విషయమని ఆయన వ్యాఖ్యానించారు.

మార్కెట్ ధరలు

హైదరాబాద్‌లో బంగారం, వెండి ధరలు

హైదరాబాద్, మే 16 — బంగారం తులం

కొనుగోలు ధర	రూ. 670—00
అమ్మకపు ధర	రూ. 675—00
వెండి కిలో	
కొనుగోలు ధర	రూ. 1260—00
అమ్మకపు ధర	130 1—00
10 గ్రాముల ధర	13—50

బొంబాయిలో

బొంబాయి, మే 16 : ఈ రోజు నోమినింగ్ ధరలు ఇట్లా వున్నాయి

వెండి (కిలో)	రూ. 1292—00
స్టాండర్డ్ బంగారం (10 గ్రా)	రూ. 609—00
మే	1910—00
జూలై	రూ. 1980—00

కలకత్తాలో

వెండి నోమినింగ్	1265—00

విదేశీ ద్రవ్యం అక్రమ లావాదేవీలు: ఒకరి అరెస్టు

న్యూఢిల్లీ, మే 16: విదేశీ ద్రవ్యం అక్రమ లావాదేవీలు సాగించే బాల్‌చంద్ ధన్వర్‌లాల్ కొఠారియాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసారు. 1975 జూలై 30 నుంచి ఇతని జాడ తెలియడంలేదని, అతనిపై డిటెన్షన్ ఉత్తర్వులు కూడా ఆ తేదీకి జారీ అయి వున్నవని డైరెక్టరేట్ ప్రతినిధి చెప్పారు.

వివాహం

యాడికి, మే 15 : శ్రీ బాలా చిన్నప్ప పుత్రులు చి. రామచంద్రుడు, సత్యనారాయణలకు అనంతపురము వాస్తవ్యుడు శ్రీ వి. కృష్ణమూర్తి పుత్రిక చి. సౌ. సావిత్రమ్మ, యాడికి వాస్తవ్యుడు లేటు శ్రీ జి. సుబ్బరాయుడుపుత్రిక చి. సౌ. సుశీలమ్మలకు శ్రీ బాలా చిన్నప్ప స్వగృహమున వివాహములు వైభవోపేతముగా జరిగినవి. పలువురు పెద్దలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

డా. నాగప్ప అల్వా నియామకంపై గాంధీ శాంతి సంస్థ కార్యదర్శి విమర్శ

చండీఘర్, మే 16: నిర్వహణలో జయప్రకాశ్ నారాయణకు పేర్పు (గ్రాడ్యుయేట్స్) ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన వైద్య సౌకర్యములను గురించి ఏకసభ్య విచారణ కమిషన్‌గా డాక్టర్ నాగప్ప అల్వా నియమింపబడ్డందుకు పంజాబ్, చండీగర్, గాంధీ పీస్ ఫౌండేషన్ కార్యదర్శి శ్రీ హరికృష్ణ చోప్రా ఆశ్చర్యం వెలిబుచ్చారు. ఒక ప్రకటనలో శ్రీ చోప్రా ఇలా అన్నారు. బెంగుళూరుకు చెందిన డాక్టర్ నాగప్ప అల్వా 1975—1976 డిశంబరు మధ్యకాలంలో పోస్టు గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ నిర్వాహక సంఘ సభ్యులు. సీ.జి.ఐ. కేంద్రంలో ఒక గదిలో జయప్రకాశ్ జీవన్మరణముల మధ్య పోరాడుతున్న దశలో ఆ సంస్థ నిర్వహణతో సంబంధంకల ఒక సామాన్య బెంగుళూరు వైద్యునికన్న మరే నిపుణుడూ ఆ విచారణ కమిషన్ సభ్యత్వానికి కేంద్ర ప్రభుత్వానికి కనిపించలేదా అని ఆశ్చర్యం కల్గుతున్న దన్నారాయన.

ఈ విషయంలో మరింత విస్తృతమైన విచారణాధికారాలతో ఒక హైకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన వైద్య నాయ విచారణ సంఘాన్ని వెయ్యవలసి ఉన్నదనే తన సూచనను శ్రీ చోప్రా పునరుద్ఘాటించారు.

కేంద్ర ఆరోగ్యశాఖ ప్రతిపాదించిన విచారణాంశాలు ప్రజలు ఆశించిన దానికన్న చాలా తక్కువగా ఉన్నదునని ఆయన అన్నారు.

జయప్రకాశ్ నారాయణకు వైద్యంకోసం పి.జి.ఐ. కేంద్రాన్ని ఎందుకు ఎన్నుకున్నదీ, పి.జి.ఐ. డైరెక్టరు డాక్టరు పి. ఎన్. చట్టాపీకి, అప్పటి రక్షణమంత్రి బన్సీలాల్‌కు ఉన్న సంబంధాలు ఎలాంటివనేది కూడా పరిశీలించ దగి ఉన్నదని శ్రీ చోప్రా తమ ప్రకటనలో అన్నారు.

ఈ విధంగా విస్తృత విచారణ జరుగకపోతే ఈ తతంగం అంతా కేవలం కళ్ళు తుడవడం మాత్రంగా ఉండిపోయే అవకాశం ఉందని శ్రీ చోప్రా శంకించారు.

విచారణ సమయంలో డాక్టరు చట్టాపాధ్యాయ పెలవులో వెళ్ళమని కోరాలని, ప్రభుత్వం డైరెక్టరుకు ఇచ్చిన స్వేచ్ఛను ఇవ్వకుండా ఉండిఉంటే డాక్టరు కోషిరాజీనామా చేయడం, ఆ స్థానంలో డాక్టర్ అల్వాను నియమించాల్సి రావడం ఇత్యాదులన్నీ అవసరమై ఉండేవి కాదని శ్రీ చోప్రా అన్నారు.

ఎవరి నిర్వహణపీఠ విచారణ జరుగుతుందో వారు శాక్ష్యాలను ప్రభావితం చేయకుండా నిరోధించడం అవసరం అని కూడా శ్రీ చోప్రా అన్నారు.

డి. పి. మిశ్రా సోదరుడు కాంగ్రెసుకు రాజీనామా

భోపాల్, మే 16 : రద్దయిన విధాన సభలో సభ్యుడు శ్రీ సత్యేంద్రమిశ్రా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఆయన మాజీ ముఖ్యమంత్రి శ్రీ డి.పి. మిశ్రా తమ్ముడు.

మిజోరంలో కాంగ్రెస్ వారితో జనతా ఏర్పాటు

ఐజ్వాల్, మే 16 : మిజోరంలో జనతా పార్టీ ఆవిర్భవించింది. పూర్వం కాంగ్రెస్ శాసన సభా పక్షం ఉప నాయకుడుగా వున్న శ్రీ జె. తాన్‌గూమా జనతా మిజోరాం విభాగానికి అధ్యక్షులు

ఈ పార్టీలో ఇంతవరకూ 30 మంది చేరారు. వీరిలో ఎక్కువమంది కాంగ్రెస్ నుంచి బయటికి వచ్చినవారే.

కాంగ్రెస్ నుంచి ఏ పరిస్థితిలో బయటికి వచ్చి జనతా పార్టీ ఏర్పాటు చేయవలసి వచ్చిందో పార్టీ కేంద్ర నాయకులకు వివరించడానికిగాను ముగ్గురు సభ్యులతో ఒక ప్రతినిధి వర్గం మంగళవారంనాడు ఢిల్లీకి వెళుతోందని శ్రీ తాన్‌గూమా చెప్పారు.

అధ్యక్షుడు గాక మరో ఆరుగురు కార్యనిర్వాహకులు వున్నారు. వీరు శుక్ర, శనివారాలలో సమావేశమై, 14 మంది సభ్యులతో కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.

కొయిరాలా రిట్ పిటిషన్ కొట్టివేత

భాట్మాండు, మే 16: నేపాల్ మాజీ ప్రధాని శ్రీ బి. పి. కొయిరాలా తరఫునవేసిన హెబియాస్ కార్పస్ పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టి వేసింది.

కొయిరాలా నిర్బంధము అక్రమమని పిటిషన్‌లో పేర్కొనబడింది.

శ్రీ కొయిరాలా గత ఏడాది డిశంబరు 30 న భారత్ నుండిరాగానే ఆయన్ను అరెస్టు చేయడం జరిగింది.

ఆకాశవాణి

మంగళవారం 17-5-77

హైదరాబాదు-ఎ

ఉ. 6—10 భక్తిరంజని : సంప్రదాయ కీర్తనలు, వీరభద్రమూర్తి కృతులు, మీరా పదావళి 6—55 నిజామాబాద్ జిల్లా సమాచార లేఖ 7—15 లలిత సంగీతం 8—30, 12—05, సా. 5—15 సుస్వర, ఇదరాం గానం.

మ. 12—40 కార్మికుల కార్యక్రమం 1—20 పాడి—పంట 1—30 పనితావాణి 2—10 సంగీత సుధ.

సా. 6—25 గ్రామసీమలు : గ్రామాల్లో రక్షితమంచినీటి పథకాలు— ప్రసంగం 7—15 ఇల్లు—వాకిలి: మేము కష్టించి పని చేస్తాం— రూపకం 8—00 లేపాక్షి— రూపకం 8—45 రూపకం 9—45 రాగం, తానం, పల్లవి : వి. ఎస్. ఆనంతరావు :వీణ.

హైదరాబాదు-బి

ఉ. 9—05 సగుణా కల్యాణ్‌పూర్: గానం.

మ. 1—45 వాద్యసంగీత్ 2—00 ఫిల్మిగానే 2—30 స్త్రీల కార్యక్రమం (హిందీ.)

రా. 8—05 హరిజన్ వికాస్ మే ఆంధ్రప్రదేశ్‌కి ప్రగతి— సి. వి. చారి ప్రసంగం 8—25 వాద్య సంగీత్ 8—35 సుగమ్ సంగీత్ : ఆర్. రాజం, హరీష్, భరద్వాజ, సుశీంద్రకుమార్ 9—00 రాగధైవ్ విద్య 9—30 నైరంగ్.

యువవాణి

ఉ. 7—10 కర్ణాటక సంగీతం : ఎస్. ఆర్. మణి: గానం 7—55 రేడియో కలాశాల: భూగర్భ శాస్త్ర పరిశోధనలో భారత భూగర్భ పరిశోధన సంస్థ పాత్ర— రూపకం, చిత్ర సీమ 8—30 బిరత్ కలామే పాక్.

సా. 5—30 సాహిత్య పత్రికా కార్యక్రమం —అహంగ్ (ఉర్దూ) 6—15 హిందూస్థానీ సంగీతం : జె. దత్తాత్రేయ: వేణువు 6—30 పాశ్చాత్య సంగీతం 7—05 రంగుల తెర: చిత్రసీమ, కొత్త పాటలు.

విజయవాడ

ఉ. 6—10 భక్తిరంజని : రామదాసు కీర్తనలు, హనుమాన్ చాలీసా 7—15 లలిత సంగీతం 8—30, 12—05, సా. 5—15 ఎస్. ఎస్. రామకృష్ణశాస్త్రి : వయోలిన్.

మ. 12—40 కార్మికుల కార్యక్రమం 1—00 పసిడి పంటలు 1—30 పనితావాణి.

సా. 5—15 శ్రోతలు కోరిన శాస్త్రీయ సంగీతం 5—30 సంగీత శిక్షణ (దేశభక్తి గీతం) 7—15 పంటసీమలు 8—00 లేపాక్షి—రూపకం, రచన: జె. వి. సుబ్బారాయుడు.

కడప

ఉ. 6—10 భక్తిరంజని: భక్తి కీర్తనలు 6—40 సుభాషితాలు : పుష్పగిరి విద్యాస్వసింహ భారతీ స్వాములవారు 7—30 కర్ణాటక సంగీతం : అవిలేరి వెంకయ్య బృందం: నాదస్వరం 8—30 చిత్రమంజరి.

మ. 12—05 సంగీతామృతం : నామగిరి పేట్టై కృష్ణన్: నాదస్వరం 1—00 చిత్ర లహరి .

సా. 5—15 చిత్రమాల: కోటలో పాగా నుండి 6—05 స్థానిక ప్రకటనలు 7—00 రాయలసీమ ధరలు 8—00 లేపాక్షి— రూపకం 8—30 ప్రసంగం (మీకతా కార్యక్రమాలు హైదరాబాద్ వలె).

ముదానూ-బి

మ. 1—30 తెలుగు కార్యక్రమం: గానలహరి, చిత్ర సంగీతం.

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

నాగార్జునసాగర్ హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము

మొదటి సేజి (1×110 MW యూనిట్)

స్పెసిఫికేషన్ నెం. APT 25/77

220 K.V. ఇన్‌సులేటర్లు సప్లయి చేయుట

సీలు చేసిన టెండర్లు ట్రస్ట

గంజాయి అక్రమ రవాణా: నలుగురు విదేశీయుల అరెస్టు

విశాఖపట్టణం, మే 15 : విదేశాలకు 1100 కి. గ్రా. గంజాయిని అక్రమంగా రవాణా చేయడానికి ప్రయత్నించిన నలుగురు విదేశీయులను ఇక్కడ కస్టమ్స్ అధికారులు ఇటీవల అరెస్టు చేసారు. వారిలో ఇద్దరు కెనడియన్లు, ఒకరు అమెరికన్, ఇంకొకరు బ్రిటిష్ దేశీయుడు.

ఒక అంతర్జాతీయ గంజాయి స్మగ్లింగ్ ముఠాకు ఈ నలుగురు ఏజంట్లుగా పని చేసినట్లు చెప్పబడుతున్నది. బ్రిటిష్ పౌరుడు కంటో నడుస్తున్న ఒక నావను, ఒక 'జోడియక్' బోటును హైజాక్ చేసి రేడియోను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ నలుగురినీ ఇన్ఫర్మేషన్ మేజర్ స్టేట్ ఎదుట హాజరు పరచగా రు. 5 వేల రొక్కం పెట్టి రిలీజ్ పై వారిని జామీనుపై విడుదల చేసారు. నేపాల్ నుంచి తెచ్చిన గంజాయినంతా వారు భువనేశ్వర్‌లో ఒక హోటల్ ఎదుట పరిలేయబడిన బస్సులో దాచారు. నావలో దొరికిన గంజాయి విశాఖపట్టణం నుంచి నావకు ఎదురు చూస్తున్నారు. 'త్రాపర్' నావను నడుపుకువచ్చిన వారితో విదేశీయులు ముగ్గురు హోటల్ గదిలోను, రేవు వద్దను చర్చించారు. వారిలో జాన్ పి. బి. (?) అనే వ్యక్తి వెంటనే విమానంలో భువనేశ్వర్ వెళ్లి అక్కడనుంచి విశాఖలో హోటల్ గదిలోవున్న తన సహచరులు వాన్ ఆష్ ఆల్బర్ట్, నిల్‌సేలారీలతో మాట్లాడుతు. ఆల్బర్ట్, లారీ కూడా బస్సులో భువనేశ్వర్ వెళ్లారు. హోటల్ వద్ద బస్సును పరిలేసారు. ముగ్గురు విదేశీయులు ఎలాగో తెలివిగా దేశంనుంచి వెళ్లిపోయారు. వారు అంతర్జాతీయ ముఠా సభ్యులు.

న్యూఢిల్లీలోని రెవెన్యూ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ కేంద్ర ఎక్సైజుశాఖ అధికారులతో కలసి బస్సును మే 2 న లేదీన సోదా చేశారు. అందులో గంజాయి దొరికింది. విశాఖరేవు వద్ద వున్న నావను సోదా చేయగా రేడియో సాధనం దొరికింది. అక్రమచిత సరుకులు కొన్ని అభ్యంతరకరమయిన పత్రాలు లభించాయి.

పూరి కోస్తావద్ద ఈ గంజాయిని సేకరించి పారదీప్‌కు వెళ్లిపోవడానికి ఆ 'త్రాపర్' నావ ప్రయత్నించింది. కాని సఫలంకలేదు.

చేపతుక్కునుంచి ఇదివాహారం

న్యూఢిల్లీ, మే 16 : మత్స్య పరిశ్రమ తుక్కు పదార్థాల నుంచి పశువులకు ఆహారంగా ఉపయోగపడే "చేపమూనెలు" తయారుచేయవచ్చని నిర్ధారణ అయింది.

కర్నాటక వ్యవసాయశాస్త్ర విశ్వవిద్యాలయానికి చెందిన మత్స్య పరిశ్రమ నిపుణులు కలాశాల ఈ క్రొత్త పద్ధతిని కనుగొన్నది. చేపగుడ్డు ఆధారంగా ఆ తుక్కు నుంచి చేపమూనెలను ఆహారంగా ఉత్పత్తి చేయడం సాధ్యమయింది.

కలాశాల ప్రిన్సిపాల్ శ్రీ హెచ్. పి. సి. సెట్టి ఒక గోష్ఠిలో తమ కలాశాల పందులకు ఆ హారంగా చేపమూనెలను వాడకం చేయడం గురించి పరిశోధనలు చేయదలచిందని చెప్పారు. మామూలు చేపలు అభించడానికి అవకాశం వుందని సూచించారు. ప్రస్తుతం కోళ్ళకు, పందులకు చేపలను ముఖ్య ఆహారంగా వాడుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా గిరాకీ పెరిగి, ఉత్పత్తిలో కొరత ఏర్పడినందున చేప ఆహారం చాలా ఖరీదుగా వున్నది. టన్ను 1కి రు. 3300 వరకు ధర పెరిగింది. చేపమూనెలను ఆహారంగా ఉపయోగించడం చవకగా వుంటుందని సూచించారు. విశ్వవిద్యాలయంలో జరిగిన ప్రాథమిక ప్రయోగాలు ప్రోత్సాహకరమంజన ఫలితాల నిచ్చాయి. నంది పిల్లలకు అది చక్కని పౌష్ట ఆహారం. త్వరగా అవి ఎదుగుతాయి.

మత్స్య పరిశ్రమలు ఎక్కువగా వ్యాపించి వున్న చోట్ల చేపమూనెలను తయారు చేయడం సులభం. ఈ పరిశ్రమలు ఎంతో తుక్కు, చెత్త విడుదల చేస్తూ వుంటాయి. కదాశాలలో జరిగిన ప్రయోగాలు కొన్నిటిని శ్రీ సెట్టి వివరించారు.

6 సూత్రాల పథకం రద్దు పరిస్తే తెలంగాణా అంతటా తీవ్రాందోళన

(స్వకీయ విలేఖరి)

కొత్తగూడెం, మే 15 : తెలంగాణాకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో రూపొందిన ఆరు సూత్రాల పథకాన్ని రద్దుపరచనలసిందిగా కోరుతూ యిటీవల ఆంధ్ర ప్రాంతానికి చెందిన కొంతమంది జనతాపార్టీ నాయకులు ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తిని తీవ్రంగా విమర్శిస్తూ ఖమ్మం జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షులు శ్రీ వి. శాంతిరాం ఒక ప్రకటనలో చేశారు.

ఆంధ్ర నాయకుల ఒత్తిడికి లొంగి కేంద్రం గనుక ఈ పథకాన్ని రద్దుపరచడానికి పూనుకుంటే తెలంగాణా అంతటా తీవ్ర ఆందోళన జరగగలదని ఆయన హెచ్చరించారు. క్షణికమయినటువంటి రాజకీయ పరమయిన హామీలు చాలా ప్రమాదకరమని గడచిన చరిత్ర ఋజువు చేసిందని, రాజ్యాంగపరమయిన హామీలు, నర్దుబాట్లు కంటే భావసమైక్యత వల్లనే రాష్ట్రాల సమగ్రతకు ఒక రూపం వస్తుందని శ్రీ శాంతిరాం పేర్కొన్నారు. ఆంధ్ర—తెలంగాణా ప్రజల మధ్య భావసమైక్యతకు ఏ మాత్రం చోటు లేకుండా బోయిందనీ, బలప్రయోగం ద్వారానూ, ఎమర్జెన్సీల వల్ల ఆంధ్ర ప్రదేశ్ సమగ్రతను కాపాడదామనుకోవడం భ్రమయని అన్నారు.

ఆటుకుల బొంత ప్రతిపాదనలతో, ప్రయత్నాలతో సమైక్యత సాధించడం కల్ల. బలవంతమయిన సమైక్యతను రుద్ద కుండా రాష్ట్ర విభజనకు కనీసం జనతా ప్రభుత్వమయినా పూనుకోవాలని శ్రీ శాంతిరాం కోరారు.

శాక్రిన్ వాడకంలో కోత: సమితి బృందం సిఫార్సులు

జెనీవా, మే 16 : శాక్రిన్ వాడకం వలన పుట్టుకురావు వ్యాధి రావచ్చునన్న సందేహంతో ఆ వాడకం సగానికి సగం తగ్గించి వేయాలని అంతర్జాతీయ ఆరోగ్య నిపుణుల సిఫార్సు చేశారు. అయితే కాఫీ, తేనీరు త్రాగే వారికి ఇది వర్తించదని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి చెప్పారు. కొన్ని రకాల పానీయాలను తయారు చేసేవారు, ఇతర పరిశ్రమలు ఈ కోతను పాటించాల్సి వుంటుందని సూచించారు.

సమితి ప్రతినిధుల బృందం చేసిన సిఫార్సులను ఆరోగ్య సంస్థ వార్షిక సమావేశానికి నివేదించారు. 150 రాజ్యాలు ఇందులో పాల్గొంటున్నాయి. కిలో గ్రాము 1కి అర్ధ మిల్లి గ్రాం (.017 అవున్సుల) నుంచి పావు మిల్లి గ్రాం వరకు కనీసం తాత్కాలికంగా అయినా తగ్గించివేయాలని ఈ బృందం సూచించింది.

శాక్రిన్ విపరీత వాడకం వలన ఎలుకల విషయంలో కనుపించే మార్పులను ఈ బృందం పరిశీలించింది. పిదప కోతలను సిఫార్సు చేసింది. తాజాగా వెల్లడయిన నివేదికలపై మరింత వివరణ అవసరమని భావించింది.

అమెరికా ప్రభుత్వం కొన్నిరకాల తీపి పదార్థాలలోను పానీయాలలోను శాక్రిన్ వాడకం కోసివేయడానికి పథకాలు ప్రకటించింది. మధుమేహ వ్యాధిగ్రస్తులు కావాలంటే శాక్రిన్‌ను బిళ్ళల రూపంలో కొనుక్కోవచ్చు.

యూరేనియం సప్లై అమెరికా షరతు

వాషింగ్టన్, మే 16 : భారతదేశానికి తిరిగి యురేనియం సరఫరా చేయడానికి షరతులు వుంటాయని అమెరికా సీనియర్ అధికారులు స్పష్టం చేశారు.

అయితే నిబంధనల విషయం తమకు తెలియదని భారత ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ సోమవారంనాడు ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ చెప్పారు.

అమెరికన్ అధికారులు మాత్రం షరతులతోనే యురేనియం సరఫరా జరుగుతుందని ఈ సరఫరా విషయంలో కార్టర్ ప్రభుత్వం నిర్ణయానికి దగ్గరలోకి వచ్చిందని చెపుతున్నారు. భారతదేశం అమెరికాతో క్రొత్తగా అణు సహకార ఒప్పందాన్ని చేసుకోవాలని, ఈ ఒప్పందం క్రింద రహస్య నిర్మాణాలను వ్యవస్థలను అన్నింటినీ అంతర్జాతీయ పర్యవేక్షణ నిమిత్తం బహిరంగ పరచాలని వారు అంటున్నారు. అందరికీ ఈ షరతులతోనే విక్రయం జరుగుతోందని, భారత్‌కు ఈ షరతుల నుంచి మినహాయింపు వుండదని అమెరికన్ అధికారులు స్పష్టం చేశారు.

కర్నూల్లో ప్రభుత్వ ప్రెస్ కార్మికుల ఊరేగింపు

కర్నూలు, మే 15 : ప్రభుత్వ ముద్రణాలయ సిబ్బంది సంఘం (ఐ. ఎన్. టి. యు. సి.) అధ్యర్యాన 14 పాయంత్రం పూర్ ఊరేగింపు జరిగింది. తమ సమస్యలను త్వరగా పరిష్కరించాలని వారు నినాదాలు చేశారు. సిబ్బంది తమ కోర్కెల సాధనకై ఈనెల 9 నుంచి రిలే నిరాహారదీక్ష సాగిస్తున్నారు.

డిస్పాచ్ సెక్షన్‌లో ఆంధ్ర, తెలంగాణా సిబ్బంది నడ్మ వేతనాలలోని వ్యత్యాసాలను తొలగించాలని, తాత్కాలిక కార్మికులను భర్తీ చేయాలని, ప్రింటింగ్ సర్వీసు నిబంధనలను మార్చాలని, తాత్కాలిక ఉద్యోగులను కాయం పరచాలని, ఎమర్జెన్సీలో జారీ చేసిన అక్రమ ఉత్తర్వులను ఉపసంహరించాలని సిబ్బంది కోరుతున్నారు.

విద్యుత్ సిబ్బంది దీక్ష

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి మండలి సిబ్బంది సంఘం డివిజనల్ ఇంజనీరు కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్ష సాగిస్తున్నది. సిబ్బంది బదిలీలకు సంబంధించిన సెక్షన్ అమలుకు వారు నిరసన తెలుపుతున్నారు.

పత్తికొండ సమితిలో జీవరాశుల్ల తండా వద్ద జరిగిన సభలో 26 సుగాలీ కుటుంబాలకు రు. 24300 భరీదు చేసే ఎడ్ల జతలను ఆదోని ఆర్. డి. ఒ. పంపిణీ చేశారు. వారికి విత్తనాలు పగంబరా కొనుగోలుకు సమితి ద్వారా బుణాలిస్తారని కూడా తెలుపబడింది. (స్వ.వి.)

నాగార్జున యూనివర్సిటీ ఉపాధ్యాయేతర సిబ్బంది కార్యాచరణ సంఘం

నాగార్జునసాగర్, మే 16 : నాగార్జున విశ్వవిద్యాలయ ఉపాధ్యాయేతర సిబ్బంది సంఘం నర్సు సభ్య సమావేశంలో ఈ క్రింది వారిని కార్యాచరణ సంఘానికి ఎన్నుకున్నారు. ఈ సంఘం ఏప్రిల్ 22న సమర్పించిన కోర్కెల పత్రానికి అధికారులు ఇంత వరకు సమాధానం ఇవ్వనందున భావి కార్యక్రమాన్ని గురించి పరిశీలిస్తుంది.

సంఘం అధ్యక్షుడు : శ్రీ సి. హనుమంత్‌ప్రసాద్, కార్యదర్శి : శ్రీ సి. హెచ్. వి. కృష్ణమూర్తి

సభ్యులు : శ్రీయుతులు : వై. లాలజపతి రాయ్ (సిబ్బంది సంఘం అధ్యక్షుడు), శ్రీ వి. విక్టర్‌మోహన్ (సిబ్బంది సంఘం కార్యదర్శి), శ్రీయుతులు వి. సుబ్బారావు, ఎ. వెంకటరత్నం, కె. రామకృష్ణారావు, వై. గోపాలకృష్ణమూర్తి, సి.హెచ్. హరిబాబు, సి.హెచ్. కృష్ణమూర్తి.

మద్యనిషేధంపై మురార్జీ వివరణ

హోషియార్‌పూర్, మే 16: మద్యనిషేధాన్ని అమలుపరచటానికి శాసనం ఏమాత్రం దోహదం చేయదని ప్రధాన మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ ఆదివారంనాడు ఇక్కడ అన్నారు. మెజారిటీ ప్రజలు ఈ విషయంలో ఆసక్తి చూపినట్లయితే శాసనాన్ని అమలు పరచటానికి దోహదం చేయవచ్చునని ఆయన అన్నారు.

మొట్ట మొదటగా ఆల్కహాలు తీసుకోవటం వల్ల కలిగే నష్టాలను ప్రజలకు బోధించాల్సి వుందని శ్రీ మురార్జీ చెప్పారు.

శ్రీ మహావీర్ జైన్ యోగ సంఘం అధ్యర్యాన కేవల్ జైన్ సమాలోహ సమావేశానికి శ్రీ మురార్జీ ముఖ్య అతిథిగా వచ్చారు.

భారీ విద్యుత్పరికరాల కర్మాగారంలో అక్రమాల గురించి దర్యాప్తుకు విజ్ఞప్తి

హైదరాబాదు, మే 16 : రామచంద్రాపురంలోని భారీ విద్యుత్పరికరాల కర్మాగారంలో అత్యవసర పరిస్థితి అమలులో ఉన్నప్పుడు జరిగిన అక్రమాలను గురించి, దుబారాను గురించి ఉన్నతస్థాయిలో దర్యాప్తు జరిపించాలని జనతా పార్టీ నాయకులు శ్రీ ఎల్. ఎస్. రాజు (ఎం. ఎల్. సి.) శ్రీ బంగారు లక్ష్మణ్ కేంద్ర ప్రభుత్వాని కోరారు.

అత్యవసర పరిస్థితి అమలులో ఉన్న కాలంలో ఈ సంస్థలో "విసీ బస్సీ లాల్ సాలన" కొనసాగిందని అదివారం వారు ఒక పత్రిక ప్రకటనలో ఆరోపించారు. ఒటీల లోక్‌సభ ఎన్నికల సందర్భంలో ఈ సంస్థ యాజమాన్యం కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం కోసం ఒక కార్యాలయాన్ని తెరిచింది. కాంగ్రెస్ అభ్యర్థులు వాడుకునేందుకు, లేనిక జీపులు, అంబాసిడర్ కార్లు ఇచ్చింది. విజయవాడ తదితర చోట్ల పార్టీ ఎన్నికల ప్రచారానికి కంపెనీ వాహనాలను పంపించింది. అని వారు ఆరోపించారు. నూరు 1 నుంచి 15 వరకు కంపెనీ కార్మికులు 200 మందిని కాంగ్రెస్ తరపున ప్రచారానికి పంపించింది. వారు డ్యూటీలో ఉన్నట్లే పరిగణించింది. అంటే కాంగ్రెస్ వారే పోయి జనతా ప్రభుత్వం ఏర్పడ్డంతో వారందరినీ ఆ 15 రోజులకు శలవు దరఖాస్తులు ఇమ్మని ఆదరబాదరగా అడిగి తీసుకుంది.

గత డిశంబరులో శ్రీ సంజయ్ గాంధీ ఇక్కడికి వచ్చినప్పుడు ఆయన సమావేశాలకు గుంపులను పోగుచేసేందుకు, యువజన కాంగ్రెస్‌లో సభ్యులను చేర్పించేందుకు కంపెనీ కార్మికులను పంపించింది. కాంగ్రెస్ వోటమి వెల్లడి అయ్యేదాకా వీరు కూడా డ్యూటీలో వున్నట్లే పరిగణించింది.

కంపెనీ కార్యాలయం లోని ప్రతిగది, హాలులో ఉన్న శ్రీమతి ఇందిరా గాంధీ ఫోటోలు గాక ఆమె నిలువెత్తు తైలవర్ణ చిత్రాలు రెండింటిని రు. 35 వేలు పెట్టి భరీదు చేసింది. ప్రముఖ వ్యక్తులైన రైనా బి. హెచ్. ఇ. ఎల్. సందర్శించ వచ్చినప్పుడు ఎంతో ఖర్చుతో విందులు చేసి విలువైన బహుమతులిచ్చింది. ప్రపంచ బాంకు అధ్యక్షుడు శ్రీ మెక్ నమారా వచ్చి నప్పుడు కొన్ని లక్షలు ఖర్చు చేసింది. కార్యాలయ భవనంలో కొంత భాగాన్ని ఎయిర్ కండిషన్డు, మూవీ థియేటర్ నిర్మించి విలువైన తివాచీలు, ఫర్నీచర్ అమర్చింది. బ్రాస్ లాంపులు దాన్లో అమర్చి బి. హెచ్. ఇ. ఎల్. పై ఫిల్మ్ ప్రదర్శన ఏర్పాటు చేసింది అని కూడా ఆరోపణ పత్రంలో వివరించారు.

ఇదంతా విచారించేందుకు ఒక ఉన్నతాధికార సంఘాన్ని నీలయినంత వరకు పార్లమెంటరీ సంఘాన్ని నియమించాలనీ కోరింది.

వచ్చే ఎన్నికల్లో ఆర్.ఎస్.ఎస్. జనత కోసం పనిచేయదు

కొచ్చిన్, మే 16 : వచ్చే శాసన సభ ఎన్నికలలో భ్రష్టులు స్వయం సేవక్ సంఘం ఏ రాజకీయ పక్షం తరపున పని చేయబోదని ఆర్. ఎస్. ఎస్. సర్‌సంఘ్ చాలక్ శ్రీ బాలాసాహెబ్ దేవరాసు స్పష్టం చేశారు.

లోక్‌సభ ఎన్నికలలో ఆర్. ఎస్. ఎస్. కార్యకర్తలు జనతా పార్టీ కోసం పని చేశారని అయితే అప్పుడు ప్రజాస్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేయదలచుకున్న ప్రభుత్వాన్ని మార్చడానికి గాను పార్టీ తరపున పని చేయవలసి వచ్చినదని ఆయన వివరించారు. ఆర్. ఎస్. ఎస్. రాజకీయ వ్యవస్థ కాదని, అందువల్ల ఇప్పుడు రాజకీయాలకు దూరంగా వుండగలదని ఆయన తెలిపారు.

అ. భా. సోషలిస్టు క్రొత్త సి.ఎఫ్.డి.ల సమిష్టి పోటీ

లక్నో, మే 16 : అఖిల భారత సోషలిస్టుపార్టీ, ప్రజాస్వామ్య కాంగ్రెసు పేరుతో పునరుద్ధరింపబడిన సంస్థ కలసి ఉత్తర ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ శాసనసభల ఎన్నికలలో పోటీ చేస్తాయని, అ. భా. సోషలిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి డా. ఎం. ఎం. హాషీం చెప్పారు.

ఉత్తరప్రదేశ్ ప్రజాస్వామ్య కాంగ్రెస్ కన్వీనరు, మాజీ ఎం. ఎల్. ఎ. శ్రీ సుబేదార్‌సింగ్ యు. పి. విధానసభలోని మొత్తం 425 స్థానాలకు ఈ రెండు పార్టీలు కలిసి అభ్యర్థులను నిలబెట్టుతాయని ఒక గోష్ఠిలో చెప్పారు. మే 17 కల్లా అభ్యర్థుల జాబితా, సమిష్టి ఎన్నికల ప్రణాళిక సిద్ధమవుతాయని ఈ ఉభయులు తెలియజేశారు.

భద్రాచలంలో మండు టెండలు

భద్రాచలం, మే 16 : గత కొద్ది రోజులుగా యిక్కడ మండు టెండలు కాస్తున్నాయి. ఆదివారం ఉష్ణోగ్రత ఫా. 113.1 డిగ్రీలుగా వుంది. ఉదయం 9 గంటల నుండి రాత్రి పొద్దుపోయేదాకా వడగాడ్పులు వీస్తున్నాయి.

భద్రాచలం డివిజన్‌లో చాలాచోట్ల బావులు ఎండిపోయాయి. మంచినీళ్ళకు ప్రజలు నాలుగు అయిదు కిలోమీటర్లు పోవలసి వస్తున్నది.

జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు

శ్రీనగర్, మే 16: జమ్మూ— కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జూన్ 30, జూలై 2 తేదీల మధ్య రెండు మూడు రోజుల్లో జరుగవచ్చని అధికార వర్గాల వారు చెప్పారు.

ఉత్తరాది 9 రాష్ట్ర శాసనసభల ఎన్నికలు జరిగినప్పుడే కాశ్మీర్ శాసనసభ ఎన్నికలు జరిగే సావకాశం లేదని ఈ వర్గాలవారు చెప్పారు.

జూన్ 6 న లడక్ లోక్‌సభ నియోజక వర్గంలో జరుగవలసిన పోలింగ్ జూన్ 30 వ తేదీకి వాయిదా పడవచ్చని కూడా ఈ వర్గాలు వెల్లడించాయి.

సాంఘిక, ఆర్థిక న్యాయ సాధనకు నూతన విధానం

పూనె, మే 16: ప్రజలకు సాంఘిక, ఆర్థికన్యాయం సమకూర్చేందు కుద్దేశించిన కొత్త విధానాన్ని పుణ: రూపొందించేందుకు కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ మోహన్‌ధారియా అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం ఒకటి ఏర్పాటైంది. ఈ త్రిసభ్య సంఘంలో దేశీయాంగశాఖ మంత్రి శ్రీ చరణ్‌సింగ్, రైల్వే మంత్రి శ్రీ మధు దండావతే సభ్యులుగా ఉంటారు.

మహారాష్ట్ర రవాణా సంస్థ మజ్దూర్ సభ 14 వ సమావేశాన్ని ప్రారంభిస్తూ ఈ విషయాన్ని శనివారం ఇక్కడ శ్రీధారియా తెలియచేశారు. సభకు కమ్యూనికేషన్లమంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజు అధ్యక్షత వహించారు. ధరలను అదుపులో పెట్టేందుకు ప్రభుత్వం కొత్తగా తీసుకునే చర్యలు వచ్చే నెలలో ప్రవేశపెట్టే బడ్జెట్లో వెల్లడి కాగలవని ఆయన అన్నారు.

సంఘటిత కార్మికరంగంలో పనిచేసే వారికి నిర్బంధ డిపాజిట్ బకాయిలు చెల్లింపు, బోనస్‌ను ముఖ్యమైనదేనని ఆయన అంగీకరించారు. అయితే రోజుకు రెండు పూటలు తిండి దొరక్క అల్లాడే 70 శాతం జనాభా అవసరాలు అంతకంటె ముఖ్యమైనవని కార్మికులు గుర్తించాలన్నారు.

ఒకే రోజున మద్రాసులో 3 బస్సు ప్రమాదాలు: 4 గురి మృతి

మద్రాసు, మే 16 : నగరంలో మొన్న జరిగిన మూడు బస్సు ప్రమాదాలలో నల్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు.

ప్రభుత్వ పల్లవన్ రవాణాసంస్థ బస్సు వశంతప్పి రోడ్డు పక్కనగల మరగుదొడ్డిని ఢీకొన్నది. అక్కడ ఒక పురుషుడు ఒక స్త్రీ మరణించారు. మరుగు దొడ్డిని ఢీకొనక ముందు, ఒక సైకిలిస్టును కూడా గుద్దుకొంది. గాయపడినవారిని ఆస్పత్రిలో చేర్చారు.

మరో ప్రభుత్వ బస్సు పూనమల్లి హైరోడ్డుమీద ఒక బాంకు ఆవరణలోకి చొచ్చుకు పోయింది. అక్కడ తీవ్రంగా గాయపడిన ఒక వ్యక్తి ఆస్పత్రికి తీసుకు వెడుతుండగా మరణించాడు.

పురసవాకం ప్రాంతంలో ఒక పాదచారిని సిటీ బస్సు గుద్దుకొంది. అతడు ఆస్పత్రిలో మరణించాడు.

నర్సాపూర్ తాలూకా జనతాపార్టి కార్యవర్గం

నర్సాపూర్ (మెదక్ జిల్లా), మే 13 :— ఈ తాలూకా జనతా పార్టీ కార్యవర్గ సమావేశం ఈనెల 9వ అధ్యక్షులు శ్రీ నాయిని గోపాలరెడ్డి అధ్యక్షతన జరిగింది. శ్రీ బి. రాంరెడ్డి అర్గనైజింగ్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికయినారు. వారి పేరు అధ్యక్షులు శ్రీ గోపాల్‌రెడ్డి ప్రతిపాదించగా తాలూకా ప్రధానకార్యదర్శి శ్రీ హెచ్. నర్సింగ్‌రావు బలపరచారు.

ఈ సమావేశమునకు ప్రధాన అతిథిగా వచ్చిన జిల్లా జనతా పార్టీ ఉపాధ్యక్షులు, శ్రీ ఎం. నరుతురామరెడ్డి ప్రసంగించారు.

విజయవాడలో షటిల్ బాడ్మింటన్ వేసవి శిక్షణ శిబిరం

హైదరాబాదు, మే 16: ఆంధ్రప్రదేశ్ షటిల్ బాడ్మింటన్ సంఘం అధ్యర్యాన మే 25 నుండి జూన్ 9 వరకు విజయవాడలో వేసవికాలపు శిక్షణా శిబిరం జరుగుతుంది.

రాష్ట్ర తరపున ఆడిన బాడ్మింటన్ ఆటగాళ్ళు, 18 ఏండ్లలోపు వయస్సుగల బాలురు, 19 ఏండ్ల లోపు వయస్సుకల బాలికలు ఈ శిక్షణకు అర్హులు.

జిల్లా బాడ్మింటన్ సంఘాలు సిఫార్సు చేసే అప్లికేషన్ ఫారాలు కార్యదర్శి, ఆంధ్ర బాడ్మింటన్ (షటిల్) సంఘం, బ్రహ్మానంద రెడ్డి స్టేడియం అడ్రసుకు పంపాలి. తదితర వివరాలు కూడా ఆయన వద్దనుండి పొందవచ్చు.

ఈ శిక్షణ జరిగే కాలంలో శిక్షకులకు ఉచిత భోజన, వసతి సౌకర్యములు సమకూరుస్తారు.

ఆర్. ఎస్. ఎస్. కార్యకర్త గోపాలకృష్ణ రావుకు సత్కారం

మంచిర్యాల, మే 14 : అత్యవసర పరిస్థితిలో సీసా క్రింద బంధించబడి ఇటీవలే విడుదలయిన ఆదిలాబాదు జిల్లా ఆర్. ఎస్. ఎస్. కార్యకర్త శ్రీ డి. గోపాలకృష్ణ రావును ఇక్కడి నరసింహ శిక్షణ మండిర్‌వారు మే 6 న సన్మానము చేశారు. శ్రీ దాసరి తిరుపతయ్య స్వాగతం పలికారు, శ్రీ యం. జగన్నాథరావు వందన సమర్పణ చేశారు.

రాష్ట్రంలో జరిగిన ఎమర్జెన్సీ అత్యాచారాలపై గ్రంథం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 16: పౌరహక్కుల పరిరక్షణకు విస్తృత ప్రాతిపదికతో సమైక్యంగా ఒక ఉద్యమాన్ని తీసుకురావలసివున్నదని ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం కార్యవర్గ సభ్యులు, జిల్లా ప్రతినిధుల సమావేశం పేర్కొన్నది.

ఈ సంఘాన్ని పునరుజ్జీవింపజేయడానికి గాను వీరు ఇటీవల ఇక్కడ సమావేశమైనారు.

రాష్ట్రస్థాయిసమావేశాన్ని జూన్‌లో ఏర్పాటు చేయాలని వీరు నిర్ణయించారు.

రాష్ట్రంలో అత్యవసర పరిస్థితిలో జరిగిన అత్యాచారాలపై ఒక పుస్తకాన్ని ప్రచురించాలని ఈ సమావేశం నిర్ణయించింది. ప్రముఖ కవి శ్రీ శ్రీ ఈ సమావేశానికి సందేశం పంపుతూ సందేశాన్ని పంపించారు.

అత్యవసర పరిస్థితిలో జరిగిన అత్యాచారాల వల్ల బాధితులు గురైనవారు తమ అనుభవాలను శ్రీ నెక్కలపూడి రామారావు, 1—1—296 అశోక్‌నగర్, హైదరాబాదు అనే చిరునామాకు వ్రాసి పంపాలని వీరు కోరారు.

17 మంది సభ్యులతో ఈ సమావేశంలో ఒక ఆడ్‌హాక్ సంఘం ఏర్పాటు చేయబడింది.

శ్రీయుతులు సి. విఠల్‌రావు, శ్రీ ఎం. రంగనాథం ఈ సంఘం సభ్యులు. పౌరహక్కుల రక్షణకై పోరాటం సాగించేందుకు ఒక సమైక్య సంఘటనను ఏర్పాటుచేసే నిమిత్తం పౌర హక్కులకోసం పోరాడే ఇతర పార్టీలు, వ్యక్తులు, సంస్థలతో సమాలోచనలు జరుపడానికి ఈ సమావేశం శ్రీ వై. కాశీపతి, శ్రీ నెక్కలపూడి రామారావు, శ్రీ పి. వరవరరావులకు అధికారం ఇచ్చింది.

కమ్యూనిస్టు విప్లవకారులతో సహా రాజకీయ కైదీలందరినీ వెంటనే విడుదల చేయాలని, వారిపై మోపిన కేసు లన్నిటినీ ఉపసంహరించాలని ఈ సమావేశం కోరింది.

పార్వతీపురం, సికింద్రాబాదు, నాగిరెడ్డి కుట్ర కేసులను రద్దు చేయాలని డిమాండు చేసింది. కల్లోలిత ప్రాంతాలను రద్దు చేయాలని, సంఘర్షణల పేరుతో విప్లవకారులను కాల్చివేసిన సంఘటనలపై న్యాయ విచారణ జరగాలని, మీసా, డి.ఎ.ఆర్. ఇతర నిర్బంధ చట్టాలను రద్దు చేయాలని, 42 వ రాజ్యాంగ సవరణను, ఇతర అక్రమ సవరణలను రద్దు చేయాలని ఈ సమావేశం కోరింది.

ప్రతి పౌరునికీ పని చేసే హక్కు కల్పించాలని పౌర హక్కుల సంఘం అభ్యర్థించింది.

మరణశిక్షను రద్దు చేయాలని వీరు కోరారు. విప్లవ సాహిత్యంపై వున్న నిషేధాన్ని తొలగించాలని, చంచల్‌గూడా కైదులోని నక్సలైట్ల కోర్కెలను అంగీకరించాలని, అక్రమంగా నిర్బంధంలో వుంచిన బ్రహ్మం విద్యార్థి చొక్కయ్యవంటి వారి విషయం లోను అత్యవసర పరిస్థితిలో పోలీసు దమనకాండపై న్యాయ విచారణ జరుపాలని ఈ సమావేశం కోరింది.

మృతవీరులకు జోహార్లు అర్పిస్తూ సమావేశం ఒక తీర్మానాన్ని చేసింది.

మరణం

తేది 7—5—77 [illegible]

[illegible] పామిరెడ్డి బాదంలు [illegible]

తేది 21—5—77 శనివారం గుడిలో జరుగు [illegible]

[illegible] పుతితిపోటి [illegible]

[illegible]—5—77.

[illegible] కాన్వెంటులు [illegible]

(సర్టిఫికేట్ 1 నుండి 10 [illegible])

గాంధీనగర్ : : కాకినాడ

బాలురకు మంచి హాస్టలు వసతి గలదు. ఇంజీనీరు మిత్రులు [illegible] తరగతివరకు [illegible] పాఠశాల కలదు [illegible] చేరగోరువారు 1977—78 సం. కు మే 1 తేదీనుండి [illegible] కొత్త అడ్మిషన్లు రిజర్వు చేసుకోవలెను.

(8, 9, 10 తరగతులకు సీట్లు తక్కువ)

టూ గూర్ ఎడ్యుకేషనల్ సొసైటి

హెడ్ఆఫీసు : మైసూరు, బ్రాంచి : కాకినాడ.

గాంధీనగరం ఆఫీసు పనిచేయుకాలము ఉ. 8 నుండి 10—30

ఏజంట్లు (1000) కావలెను

మా సేవింగ్సు పథకములో సభ్యులను చేర్చుటకై అన్ని జిల్లాల యందలి నగరములు, పట్టణములు మరియు గ్రామములలో ఏజంట్లు కావలెను.

మీ నగరము — పట్టణము— గ్రామమునుండి పూర్తి/పార్టు టైము ఏజంట్లుగా

నెలకు రు: 500/— నుండి రు. 1,000/— ల వరకు సంపాదించండి.

ఉచిత సాహిత్యము — దరఖాస్తు ఫారము మరియు కమీషను చార్టులకై ఈ దిగువ వారిని సంప్రదించండి లేదా వ్రాయండి :

గుజరాత్ సేవింగ్స్

ఆంధ్రప్రదేశ్‌లోని మా కొత్త బ్రాంచీలు:
★ 23—11—40 నిరాల బిల్డింగ్, ఏలూరుబజార్, గుంటూరు 3. ★ రాష్ట్ర పతిరోడ్డు, గాయత్రిబిల్డింగ్స్, నల్గొండ. ★ బస్‌స్టాండు దగ్గర, నిర్మల్.
★ 8—24—151 మెయిన్ రోడ్డు, కె.వి.పి. బిల్డింగ్, రాజమండ్రి. ★ పి. వి. ఎస్. మాన్షన్, శేషిపేరన్ స్ట్రీట్, చిత్తూరు ★ 18—177, నెహ్రూ రోడ్డు, కర్నూలు.
★ సి. ఆర్. రావు బిల్డింగ్, మెయిన్‌బజార్, కాకినాడ. ★ 71, చంద్రలోకబిల్డింగ్, 111 సరోజినీదేవీ రోడ్, సికింద్రాబాద్ 3.

ఆంధ్రప్రాంతీయ బ్రాంచీలు :
(1) కోటి, బ్యాంక్ స్ట్రీటు, హైదరాబాద్—1, టెలిఫోన్ — 53706.
(2) గాంధి నగర్, బిసెంటు రోడ్, విజయవాడ—3, టెలిఫోన్: 72152.

బ్రాంచీలు : ★ స

గంటల పంచాంగం

1977 మే 17 మంగళవారం

శ్రీ సింగళభాషా సం॥ వైశాఖ బహుళ చతుర్దశి బహుళ చతుర్థశి ఉ॥ 5—50, భరణి సా॥ 6—27, వర్జ్యం లేదు.

1977 మే 18 బుధవారం

బహుళ అమావాస్య ఉ॥ 8—21, కృత్తిక రా॥ 9—32, వర్జ్యం ఉ॥ 7—59ల 9—47 కు

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1968 – 1972)

ఆంధ్రపత్రిక

పురుషోత్తమరావు యాజకరించిన
[illegible] తన సమంబుపకను తా
[illegible] చేయుటకు
[illegible] పర్మ పత్రికలు కొల్చిన
(మహాభారతము)

శ్రీ శోభకృత్ సం॥ వైశాఖ బహుళ చతుర్థశి మంగళవారం

ప్రజల ప్రణాళిక

కేంద్ర అర్థికమంత్రి శ్రీ పటేల్ ఒక ప్రజల ప్రణాళికని విడుదల చేశారు. దీనిని తయారు చేసిన సంస్థ పేరు 'ఇండియన్ రిసెయిజాన్స్ ఇన్‌స్టిట్యూట్' లేక భారతదేశపు పునరుజ్జీవన సంస్థ. ఈ సంస్థని కీ॥ శే॥ ఎస్. ఎస్. రాయి నెలకొల్పారు. ప్రణాళికని తయారుచేసినవారిలో శ్రీయుతులు తార్కుండె, అమృతానంద దాస్ మొదలయినవారు ఉన్నారు. శ్రీ రాయి 1944 లో మొదటి ప్రజల ప్రణాళికని వెలువరించారు. కాబట్టి నేటిది రెండవ ప్రజల ప్రణాళికగా పేరు పొందుతోంది. జనతాపార్టీ నాయకులు ఈ ప్రణాళికవల్ల విశ్వాసం కలిగి ఉన్నారని అనుకోవచ్చు. పారిశ్రామికంగా విప్లవంగా వర్ణింపబడేది భారత దేశంలో ఆలస్యంగా మొదలయింది మరి మొత్తంమీద అందరూ అంగీకరిస్తారు. ఇక్కడ కొత్త సాంఘిక రాజకీయ చైతన్యం ఏర్పడినప్పటి నుంచీ ఎందరో భారతదేశాన్ని పీడించే దారిద్ర్యాన్ని గురించీ, జరగవలసిన అభివృద్ధిని గురించీ ఆలోచిస్తూనే వచ్చారు కాని, మహాత్మాగాంధీ స్వాతంత్రోద్యమంలోకి ప్రవేశించిన తరువాతనే రాజకీయాలు కొత్తరూపాన్ని ధరించాయి. ఆయన తన దేశప్రజల స్థితిని మెరుగుపరచటానికి కొన్ని పద్ధతులని అవలంబించారు. వీటిలో వ్యక్తులకీ, అహింసకీ ఎక్కువ ప్రాముఖ్యత ఉంది మార్పు వయి నుంచిమాత్రమే కాకుండా వీలయినంతవరకు కిందినుంచివస్తే మంచిదని నమ్మినవారిలో గాంధీగారు ఒకరు అంటే సత్యదూరం కాదు. సుమారు రెండు దశాబ్దాలకింద భారతదేశంలో ప్రారంభింపబడిన ప్రణాళికలలో భారీపరిశ్రమలకీ, ప్రాజెక్టులకీ ముఖ్యస్థానం లభించింది. ఈ విధానం సరికాదని అన్నవారిలో బ్రిటిషు ఫాబియన్ సోషలిస్టులు కొందరివద్దనుంచి పశ్చిమ జర్మనీ ఆర్థికాభివృద్ధికి ప్రధాన కారకుడుగా పరిగణింపబడిన కీ॥ శే॥ ఎర్‌హార్డ్ దాకా ఉన్నారు. జపాన్ వంటి దేశాలు ముందు చిన్న, మధ్యరకం పరిశ్రమల విషయంలో బాగా అభివృద్ధి సాధించి తరువాతనే భారీ పరిశ్రమలలోకి దిగాయని శ్రీ ఎర్‌హార్డ్ అనే వారు. పెద్దకర్మాగారాలు, ప్రాజెక్టుల నిర్మాణం ఒక పక్క కొనసాగుతున్నప్పటికీ గాంధీ సంప్రదాయాల ప్రభావం పూర్తిగా తొలగిపోని భారతదేశంలో ఖద్దరు, చేనేత, సహకార రంగంలో చిన్న చక్కెర కర్మాగారాలు, జాతీయ విస్తరణ పథకాలు మొదలయిన వాటికి కొంతవరకయినా ప్రాముఖ్యత ఉంటూనే వచ్చింది. ఇటీవలి కాలంలో కొన్ని వినాదాలు కొన్ని వర్గాలవారి సమస్యలని ప్రత్యేకంగా పేర్కొనటాన్ని కూడా గమనించవచ్చు. కీ॥ శే॥ రాజగోపాలాచారి భారతదేశంలో ఏర్పడిన ఆర్థికాభివృద్ధి ధోరణులు కొన్ని ఎటువంటి ప్రమాదాలకి దారితియ్యగలవో హెచ్చరించిన వారిలో ప్రథములు. ఇప్పటికి సుమారు రెండు సంవత్సరాలకింద మొదలయి వంతొమ్మిది నెలలపాటు కొనసాగిన పరిస్థితులు ఆయన హెచ్చరికలలో ఎంత నిజం ఉన్నదో నిరూపించాయి. ఎన్నోకారణాలవలన దేశంలో అత్యవసర పరిస్థితికి ముందు ఉన్న వ్యవస్థ తిరిగి పనిచెయ్యటం ప్రారంభించినట్లే తోస్తుంది. కాని అధికారానికి కొన్ని అడ్డంకులు ఉన్నప్పుడే అది దుర్వినియోగం అయ్యే అవకాశాలు తగ్గుతాయన్న సంగతిని మర్చిపోకూడదు. రెండవ ప్రజల ప్రణాళిక పరిధి 20 సంవత్సరాలు. దీని ప్రధాన లక్ష్యాలు వాటిలో పెరిగే జనాభా కనీసపు అవసరాలు తీరాలి, నిరుద్యోగ సమస్య పరిష్కారం ద్వారా జనం దేశంయొక్క అభివృద్ధి కార్యక్రమాలలో మరింతగా పాలుగొనగలగాలి, ఆర్థికాభివృద్ధి ఫలితాలు న్యాయంగా పంపిణీ కావాలి, జనంలో 40 శాతం అనుభవిస్తున్న పేదరికం తొలగిపోవాలి. ఈ లక్ష్యాలు నెరవేరేందుకు ప్రభుత్వంవారు నేరుగా పారిశ్రామికాభివృద్ధిలో కలుగచేసుకొనకుండా ప్రజలకి ఉపయోగకరంగా ఉండే కార్యక్రమాలలోనే ఎక్కువగా పాలుగొనాలని ప్రణాళికని తయారు చేసినవారు అంటున్నారు. వీరి ఆశయాలు నెరవేరితే మంచిదే. ప్రణాళికలని బాగా కేంద్రీకృతం చేసిన వారే కనీసం వ్యవసాయం విషయంలో తమ విధానాన్ని మార్చుకొనటం ఆధునిక కాలాలలో కొన్ని దేశాలలో జరిగింది. ఈ దేశాలని పాలించేవారు ఇటీవల కొంతకాలంగా తమకంటే అభివృద్ధిచెందిన దేశాల వద్ద సహాయం పొందటానికి సందేహించటం లేదు. వాటిలోనే మార్పులు రాగా లేనిది భారత దేశంలో వస్తే ఆశ్చర్యం లేదు.

బెంగాల్లో జనతా, మార్క్సిస్టుల చర్చలు విఫలం: జ్యోతిబాసు ప్రకటన

కలకత్తా, మే 16: పశ్చిమ బెంగాల్‌లో సీట్ల సంబంధి సమస్యపై మార్క్సిస్టు పార్టీకి 104 సీట్లు కేటాయించగలమని జనతాపార్టీ వారు ప్రతిపాదించారు.

ఇది విన్నట్లే తాజా ప్రతిపాదన ఈ ప్రతిపాదన తమకు ఆమోదయోగ్యమైనదిగా లేదని మార్క్సిస్టు నాయకుడు శ్రీ జ్యోతిబాసు విస్తృత పత్రికల వారితో చెప్పారు

ఎన్నికల పర్దుబాట్లపై జనతాతో చర్చలు విఫలం కావటానికి తమ పార్టీ బాధ్యత లేదని, తిరగ వాళ్ళలో ప్రజలే అర్థం చేసుకుంటారని అయన అన్నారు.

తాము, తమ ఫ్రంట్‌లోని ఇతర నాయకులు కలసి రాష్ట్ర గవర్నరు శ్రీ ఎ. ఎల్. డియాస్‌ను కలుసుకున్నామని 1972 లో మాదిరిగా ఎన్నికలలో మోసాలు జరుగకుండా కనీస జాగ్రత్తలు ఏర్పాట్లు చేయవలసిందిగా కోరామని, తాము ఈ విషయంలో కొన్ని సూచనలు కూడా చేశామని ఆయన పేర్కొన్నారు.

బెంగాల్ శాసన సభలో మొత్తం 294 స్థానాలు ఉన్నాయి.

దేశోద్ధారక స్మారకోపన్యాసం 1977

కొత్త సందర్భాలు-కొత్త మాటలు

5

(గత సంచిక తరువాయి)

శ్రీ భద్రిరాజు కృష్ణమూర్తి

ప్రపంచ భాషలను నిర్మాణాత్మక భాషలు(Building languages) అని ఆదానాత్మక భాషలు(Borrowing languages) అని కొందరు శాస్త్రవేత్తలు విభజించారు. ఇంగ్లీషు, జాపనీసు భాషలు యథాతథంగా ఇతర భాషల నుంచి కొత్త మాటలను ఎరువు తీసుకొంటాయి. వాటికి సమానార్థాలను సృష్టించుకోటం చాలా అరుదు. చైనీస్, జర్మన్, గ్రీక్, లాటిన్, సంస్కృతం Building languages. ఆరవంలో దేశ్యభాగంతోనే కొత్త మాటలు కల్పించే ప్రయత్నం బహుళంగా జరుగుతున్నది. తెలుగులో ఈ రెండు ప్రక్రియలు కనిపిస్తాయి. లిఖిత రూపంలోకి వచ్చినప్పుడు మనది నిర్మాణాత్మక భాష. సామాన్య వ్యవహారంలో ఆదానాత్మక భాష. ఒక కాలంలో తెలుగు, సంస్కృతంనుంచి తత్సమాలను విరివిగా తీసుకొన్నది. వర్నియన్, ఆంగ్లికీ పదాలు గూడా తత్సమాలుగా ఎన్నో వచ్చి చేరాయి. వాటిలో చాలా మాటలు వాడుకలోనుంచి, రాతల్లో నుంచి జారిపోయినాయి. ఇప్పుడు వ్రతికా భాషలో వచ్చే సంస్కృత తత్సమాలు కొత్తవి. ఇవి ఇదివరకు మన భాషను వాడని కొత్త సందర్భాలకోసం కల్పించుకొన్నవి.

ఈరకంగా మనం కల్పించుకొన్న మాటల్లో ఎన్ని భవలో అతుకుతాయి, ఎన్ని అతకవు అనేది మరో ప్రశ్న. అసలు అతకటం అంటే ఏమిటో వివరిస్తేనే కాని ఈ ప్రశ్నకు జవాబు లేదు. ఆయా సందర్భాలను అనుసరించి పథల్లో సమావేశాల్లో మాట్లాడవలసి వచ్చినప్పుడు గూడా రాజకీయవేత్తలు, విద్యావంతులు వ్రతికా భాషను వాడుతున్నారు. సామాన్య ప్రజలు గూడా విద్యావంతులైనప్పుడు వాళ్ళూ ఈ రకంగానే మాట్లాడుతారా, కొంతవరకు ఈ రచనా ధోరణి సరితంగ సులభమై దేశి తెలుగుకు దగ్గర అవుతుందా అనేది మరో ప్రశ్న.

నార్వీజియన్‌భాషలో ఈరకమైన సమన్వయం కుదిరింది. రచనా భాషకు— ప్రజా భాషకు ఉన్న లేదార్థి కొన్ని సంస్థలు, కొందరు వ్యక్తులు ప్రయత్న పూర్వకంగా వీలైనంతవరకు తక్కువయ్యేటట్టు చేశారు.

మన సమాజంలో సాంప్రదాయికంగా ఎప్పుడూ జరిగేవని కొత్త విషయాలు, సందర్భాలు, అనుభవాలు, ఆలోచనలూ వచ్చి చేరినప్పుడు కొత్త రచనా విధానంతోపాటు ఆలోచన విధానంలోనూ మార్పులు వస్తాయి. రావాలి. ఈ మార్పు క్రమేణా అచ్చ తెలుగు మాటలతోగాని తద్భవాలతోగాని సాధ్యం కాదు. అనువాద విధానాన్ని సులభం చేసి కొద్దిపాటి పదువు కొన్నవాళ్ళు గూడా తెలుగు వ్రతికల భావను అర్థం చేసుకోవాలంటే రెండు రకాలైన మార్పులు రావాలి. (1) వీలైనంత వరకు పైన నిరూపించిన తొమ్మిది పద్ధతుల్లో మొదటి మూడు రకాల తెలుగు మడికారానికి దగ్గర ఉండేటట్టు అనువదించటం (2) మాతృ భాషా బోధనను ఆధునిక వ్యవహార ప్రయోజనాల దృష్టిలో మార్చుకోటం.

రావలసిన మార్పులు :

అనువాద విధానం శాస్త్ర విషయంగా విశ్వ విద్యాలయాల్లో శిక్షణ ఇవ్వాలి. దీనికి జరగవలసిన పరిశోధన కూడా ఎంతో ఉంది. అర్థ వ్యక్తీకరణ, అర్థస్ఫూర్తి, స్పష్టత చెడిపోకుండా, రచనా విధానంలో ఎటువంటి మార్పులు చేస్తే ఎక్కువ మందికి భావ, శైలి అర్థమవుతాయో పరిశోధించాలి. వ్రతికా భాషలో స్థిరపడ్డ పదాలకు, పదబంధాలకు వివరణాత్మక నిర్వచనాలలో కొశాలు వెలువడాలి. మాతృభాషా బోధనలో 5, 6 తరగతులనుంచి వ్రతికా భావ పటనీయాంశం కావాలి. ఇప్పుడు మాతృభాష పేరిట పటన పాటనాల్లో ఉన్న ప్రణాళికా విధానం—తెలుగు పిల్లలు ఆధునిక భావలో ధారాళంగా రాయటానికిగాని, మాట్లాడ్డానికిగాని ఉపయోగించేట్టు లేదు. ప్రకృతి వికృతులు సంధులు అలంకారాలూ చందస్సు మొదలగు వాటికి ప్రాధాన్యం ఇస్తున్నారు. కావ్యాల్లో ఉన్న కథలను పదనంలో రాసి క్లిష్ట పదాలకు అర్థాలు నేర్పుతున్నారు. ఈరకంగా పదువుకొన్నవాళ్ళకు 'అసలీ దేశాలు', తానన నభ, పార్టీ మార్చిడి మొదలైన మాటలు అర్థం కావు. ప్రాచీన సాహిత్యం చదివించవచ్చు. మన ఆచారాలు, వ్యవహారాలు, సంప్రదాయం తెలుసుకొటం వరకే దాని ప్రయోజనం.

ఆధునిక విజ్ఞాన విషయాలను గురించి మాట్లాడాలన్నా, రాయాలన్నా ఆ శిక్షణ ఉపయోగించదు. ఈ రెంటిని మాతృభాషా బోధనలో సమన్వయించాలి. ఆధునిక ప్రయోజనాలకు అనువుగా తెలుగు వాడుకను ఎలా మలుచుకోవాలో భాషా ధ్యాపకులు విద్యార్థులకు నేర్పాలి.

(అయిపోయింది)

లేఖలు

అన్నదాతను-ఆదుకోండి

అయ్యా, ఆంధ్రదేశంలో గ్రామీణ జీవితం గడిపే వారు ఎక్కువ అందు దేశాభివృద్ధికిముఖ్యంగా ఉపయోగపడేది రైతు— వ్యవసాయం.

నానాటికీ దేశంలో అభివృద్ధి కనిపిస్తున్నా రైతు జీవితంలో మాత్రం తృప్తి అనేది లేదు. కారణం? ఎంత పండించినా, లేకపోయినా తను ఆధారపడేది ఆ పంట పైనే. వ్యాపారస్తుడికి లాభించినా, లేకపోయినా మరొక వ్యాపారం చూసుకుంటాడు.

రైతు అట్లా గాదే! తను పండించిన పంటకు... కష్టానికి ఫలితం వేరొకరు అనుభవించడానికి తప్ప తన ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చుకొనలేకపోతున్నాడు. అందుకు ఇప్పటి వరకూ ఏ ప్రభుత్వం తనతో సహకరించడంగానీ, రక్షణగానీ అందివ్వలేకపోయింది.

చెమట ధారపోసి పండించినా క్షణ క్షణం క్షీణించిపోవడం తప్ప, తన యోగక్షేమం ఆలోచించే ప్రభుత్వం కోసం ఎదురు చూపాడు.

రైతులను అండగా ఉపయోగించుకొన్న ఈ (నూతన) ప్రభుత్వం... ముందుగా ఆలోచించేది.. ఆదుకొనేది రైతును, ఆసంతృప్తితో వారాటికీ కుమిలిపోతూ నిరాశతో మిగిల్చే కన్నీటి చుక్కలు... అవి ధారగా మారక ముందే సంతృప్తి అనే చిరునవ్వు పెదవులపై కన్పింపజేయాలి. అదే ఈ ప్రభుత్వపు ముందు ఆశయంగావాలి.

అన్నదాత ఆవేదన చల్లార్చి దేశాన్ని కాపాడండి.

ముచ్చర్ల బాబూరావు, పాలకొల్లు 16

హెడ్‌మాస్టర్‌లకి చెక్కులు

అయ్యా, డిశంబరునెల వస్తుందంటే ఎయిడెడ్ ఉపాధ్యాయుల గుండెల్లో రైళ్లు పరుగెడతాయి. ప్రతి సంవత్సరం డిశంబరు నుండి మార్చి వరకు 4 నెలలు జీతాలు గ్రాంట్సు రిలీజు కాలేదన్న కారణాన ఆగిపోతాయి. ఈ నాల్గు నెలలు ఎయిడెడ్ ఉపాధ్యాయులు పస్తులతోపాటశాలలలో చదువుచెప్పవలసిందే. ప్రతి సంవత్సరం ఆదారంగానే ఈ సంవత్సరం కూడా డిశంబరు నుండి మార్చి వరకు జీతాలు ఆగిపోనవి. ఉపాధ్యాయ సంఘాలు ఎన్ని మరొకటి లేదు. ఇప్పుడు భయమే నన్ను ఆవరించింది. నా కంటస్వరం భ్రష్టమై పోయింది. ఏమిటో నా శరీరచ్ఛాయ మాసిపోయినట్టు కనిపించుతూంది. నాపై నాకే ఏవగింపు కలుగుతూంది. దీనికి కారణం కడుపునిండా లేకనున్నాను.

ఇమాంహిదుఃఖ ప్రగతిం నిశామ్యతా మనేకరూపామవి తర్కితాం పురా భయంమహత్తద్ధ్రువదయాన్న యాతిమా విచింత్య రాజాన మచింత్య దర్శనమ్ 21

ఇంతకుముందు దెన్నడూ నేను పూహించని విధంగా దుఃఖించడానికి యిలాటి స్వప్నం వచ్చింది. దీనివల్ల కలిగిన భయం మహానుభావుడైన మానాయన గురించి మరీ ఎక్కువ అయి మనస్సులో సుడులు తిరుగుతూ బయటికి రాకుండా ఉంది. ఏమి జరుగుతుందో అని భరతుడు దీనంగా అన్నాడు.

ఇది 69 వ సర్గ

(సశేషం)

అయోధ్యకాండ

యామిజాల పద్మనాభస్వామి

69 వ సర్గ

ఏతన్నిమిత్తం దీనోహం
తన్నః ప్రతిపూజయే
శుభ వ్యతీతవ మా కంటో
న స్వప్నమిద మా మనః 19

ఈ దుష్టస్వప్నం వచ్చి మనస్సు చెడిపోయింది. నా గొంతు ఎండిపోయినట్టుంది. కనుకనే మిమ్మల్ని సంతోషంగా మాటాడి మన్నించలేకపోతున్నాను.

న పశ్యామి భయ స్థానం
భయం చైవోపధారయే
భ్రష్టశ్చ స్వరయోగో మే
వాయుర్యథా చోపహతా మమ
అంగప్రసన్నిద వాత్మానం
న చ పశ్యామి కారణమ్ 20

భయానికి ఇంతకన్నా కారణం

లేఖలు పంపేవారికి మనవి

ఆంధ్రపత్రికలో ప్రచురణ కోసం 'లేఖలు' పంపేవారు తమ లేఖలని:—

★ పూర్తిగా తెలుగు లిపిలోనే.

★ పూర్తి పేరు, చిరునామా కూడా రాసి పంపాలి మనవి చేసుకుంటున్నాము.

★ చిన్న లేఖలు ప్రచురింపబడే అవకాశాలు ఎక్కువ అని కూడా మనవి చేసుకుంటున్నాము.

సంపాదకుడు

ఆంధ్రపత్రిక

పేపరులో ముద్రను ఎలా గుద్దాలి, ఎలా మడచాలి అనే విషయాలు తెలియక పోవడం చాలా ముఖ్యమైన కారణాలు. దీనివల్ల ప్రభుత్వం శ్రద్ధవహించి ప్రజలకు వోట్ల హక్కును ఎలా వినియోగించుకోవాలి అనే అంశాన్ని గురించి చలనచిత్రాల ద్వారా బోధించడమో, లేక వయోజన విద్యాకేంద్రాలలో తెలియచరచడమో చేయాలి. ఎలెక్షనులు వచ్చినప్పుడు మాత్రమే పార్టీ కార్యకర్తలు వోట్ల కోసం ప్రజల ముందుకొస్తారు. అలా కాకుండా వారు ఎలక్షనులు ఉండని ఉండకపోని వోట్ల హక్కును వినియోగించే విషయంలో ప్రజలను విద్యావంతులుగా చేయాలి. ఇందుకు సమాజ సేవాసంస్థలంటూ లోటరీ, లయన్స్, జేసీస్ మున్నగు క్లబ్‌లు పల్లెల్లో వయోజన విద్యా శిబిరాలను ఏర్పరచి వోట్లు గురించి వాళ్లని జ్ఞానవంతులుగా చేయాలి. దీనికి ప్రభుత్వం కూడా తగు రీతిన ఆర్థిక సహాయం చేయాలి. అప్పుడే నూటికి నూరు పాళ్లు వోట్లు పోలవడానికి సాధ్యమవుతుంది.

జి. అమర్‌నాథ్, స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా, ఆదోని—518301.

మాఢూరి సమస్య

('ఈక్రింది 'మా పూరి సమస్యలు' శంపిన వారందరికీ ఒక నెల రోజులపాటు 'ఆంధ్రపత్రిక' పంపుతాము. పొకర్యాన్ని బట్టి విజయవాడ—హైదరాబాద్ ఎడిషన్‌లలో వీటి ఒకటి పంపగలము. ఈ సమస్యలను పోస్టుకార్డులపైన మాత్రమే వ్రాసి పంపవలెను. ఇతరత్రా రాసినవి పరిశీలింపబడవు.)

పి. కోట కొండలో...

8000 మంది జనం ఉన్నారు కాని అసుపత్రి లేదు.

పి. షేక్‌సాహెబ్, పి. కోటకొండ, పయూ కోడుమూర్ (కర్నూలు)

ఇబ్రహీంపేట సమస్య

అగ్నిప్రమాదానికి గురి అయిన అపురూప మంబుమరి స్కూలుకి పేరు భవనం లేక విద్యార్థులు వానిలో చదువుకుంటున్నారు. చదువులు బాగా సాగటం లేదు.

జి. సాంబులు, ఇబ్రహీంపేట, బాన్సువాడ తాలూకా (నిజామాబాదు) 503187

రుద్ర భూమి లేదు

జనభా 6000 దాకా ఉంటుంది. రుద్రభూమి లేదు మా వూరికి.

పి. సూర్యనారాయణ, వెంకటరాజ కువారుడు, అంగర్, ఆలమూరు తాలూకా (తూ.గో.)

సంగ్రహ వార్తలు

గాండ్లపర్తిలో రైతు శిక్షణ కేంద్రం

అనంతపురం, మే 14 : కూడేరు పంచాయతీలోని గాండ్లపర్తి గ్రామంలో ఇటీవల రైతులకు శిక్షణా కేంద్రం నిర్వహించబడినది. డివ్యూటీ డైరక్టరు శ్రీ వి. ఎస్. రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. మేలు రకపు విత్తనాలు, నూతన పద్ధతిలో వ్యవసాయం నకాలములో రసాయన ఎరువుల వాడకాన్ని గురించి ఆయన రైతులకు వివరించారు.

వ్యవసాయశాఖ అసిస్టెంట్ శ్రీ అబ్దుల్ గఫూర్ సాహెబ్, శ్రీ వుల్లారెడ్డి, శ్రీ ఎన్. కొండన్న సభలో ప్రసంగించారు. శ్రీ ఎం. సుంకన్న వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

రాయలసీమలో జర్నలిజం అభివృద్ధిపై సెమినార్

కర్నూలు, మే 16: ప్రచార సాధనాల దిల్లీ ఇన్స్టిట్యూట్‌వారు రాయలసీమలోఆగస్టు మాసంలో జర్నలిజం అభివృద్ధిపై సెమినార్ కం వర్క్‌షాపు ఒకటిని జరుపుతారు. తెలంగాణ, ఆంధ్ర కోస్తా ప్రాంతాలలో కూడా ఇదే విధమైన ప్రాంతీయ సదస్సులు నిర్వహింపబడుతాయి.

దిల్లీ ఇన్స్టిట్యూట్‌లో ప్రొఫెసర్‌గా ఇటీవల పని చేసిన సమాచార ప్రసార శాఖల డైరెక్టరైన శ్రీ జి. ఎస్. ఎస్. రామనన్ విషయాన్ని శనివారం విలేఖరులకు చెప్పారు.

విలేఖరులు, సంపాదకులు, వార్తా పత్రికల యాజమాన్య ప్రతినిధులు, సమాచార తదితర శాఖలు ఏజన్సీల ప్రతినిధులు ఈ సదస్సులకు హాజరవుతారని భావిస్తున్నారు.

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం న్యూస్ ఎడిటర్ శ్రీ ఎస్. సుబ్బారావు, ప్రాంతీయ క్షేత్ర ప్రచారక అధికారి (హైదరాబాద్), శ్రీ బి. శ్యామలరావు, కర్నూలు ప్రజాసంబంధాల అధికారి శ్రీ జి.కృష్ణ మూర్తి విలేఖరుల సమావేశానికి హాజరైనారు.

(స్వ. వి.)

కుమారి భాగ్యలీలకు పి. హెచ్.డి. డిగ్రీ ప్రదానం

తిరుపతి, మే 16: 'ఫిలాసఫీ విద్యలో మార్పు' అనే అంశంపై దీపక్ వ్రాసిన కుమారి ఆర్. భాగ్యలీలకు శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం పి.హెచ్.డి డిగ్రీ ప్రదానం చేసింది.

చాడేపల్లిలో షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ

చిత్తూరు, మే 15: పుంగనూరు తాలూకా వాడెవల్లి గ్రామంలో శ్రీ అభీష్టదమృత్యుంజయేశ్వరస్వామివారి ఆలయంలోని శ్రీ వల్లీదేవసేన సమేత శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి నూతనంగా చేయించబడిన పంచలోహమూర్తులను అర్చకులు చంద్రశేఖర దీక్షితులు మే 20 న శాస్త్రోక్తంగా ప్రతిష్ఠ చేస్తారు. ఈ సందర్భంగా 18 నుండి 21 వరకు స్వామివారి ఉత్సవాలు జరుగుతాయి.

డాక్టర్ కబుర్లు

మన వైద్యావసరాల దృష్ట్యా ఆరోగ్య పథకాల నియామకం-3

గత వారాలలో వ్రాసిన విషయాలన్నీ పరిశీలిస్తే, అన్ని రంగాలతోబాటుగా వైద్య సదుపాయాల కొరకై నియమింపబడే (లేక ఉద్దేశించబడే) ప్రణాళికలు కూడా రాజకీయ వ్యవస్థను అనుసరించి ఉంటుందనీ, పార్టీ—ముఖ్యతత్వాల ననుసరించి పథకాల ప్రగతిలో ఎన్నో మార్పు లేర్పడుతున్నాయనీ, ఇలా వాటిలో జరిగే మార్పులవల్ల మన గ్రామీణ ప్రజల ఆరోగ్య వ్యవస్థ ఎలా అభివృద్ధి చెందనిదీ కొంతవరకైనా తెలియచేయగలిగా ననుకొంటాను.

ఈ వారంలో ఆమోద యోగ్యమైన, హర్షనీయమైన వైద్య పథకాల నియామకంలో పార్టీ ముఖ్యతత్వాల ప్రభావం లేకుండా తీసుకోతగిన కొన్ని ముఖ్య అంశాలను గురించి పరిశీలిద్దాం !

ప్రజా సంక్షేమార్థం నెలకొల్పబడే పథకాల దృక్పథాలు ఎలా ఉండాలి ?

ఏ ప్రజా సంక్షేమ పథకం అయినా (వైద్య పథకాలతోసహా) ప్రజలు—సంక్షేమం అనే రెండు అంశాలను గుర్తుంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. పై రెండింటినీ పరిశీలిద్దాం.

(1) ప్రజలు : మన భారత దేశపు వైశాల్యం, జనసంఖ్య, విభిన్న ప్రజా సమూహాలు, పలు భాషలు, పలురకాలైన సాంస్కృతిక, నైతిక విలువలు కలిగిన ప్రజానీకం, ఒక ప్రాంతానికీ మరొక ప్రాంతానికీ ఆచార వ్యవహారాలలోను, వైద్య విధానాల ఆచరణలో గల వ్యత్యాసాలు మొదలయిన వాటిని ప్రజల కొరకుగాను పథకాల నిర్వర్తచటంలో తీసుకోవలసిన ముఖ్య అంశాలలో కొన్నిమాత్రమే !

ఎవరికోసరమైతే ఈ సంక్షేమ కార్యక్రమాలను ఉద్దేశించారో వారిని దృష్టిలో ఉంచుకోకుండా నియంతృత్వ ధోరణలో కొందరు సాంకేతిక, నిర్వహణాశాలలో నిపుణుల ఆలోచనా ప్రవంతుల ప్రకారం, రాజకీయ పక్షానికి అనుగుణంగా పథకాలను ఒక కాన్ఫరెన్స్‌లోనే నిర్ణయించి, దానికై ప్రజాధనాన్ని వృధా చేయటం ఎంతవరకు సహించతగినది ?

ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలూ :

ఇక రెండవది అయిన ఆరోగ్య పథకాల నియామకంలో ప్రజల దైనందిన జీవితంలో అవసరమయ్యే వైద్య సౌకర్యాలకుగాను తగినట్లుగా పథకాల నియామకం జరగటం.

వారికి అవసర సమయాల్లో ఉపయోగపడేటట్లుగా కొన్ని సౌకర్యాలు కలవి—ప్రతి తాలూకా కేంద్రాలలో తగిన సిబ్బందితో సహా నియమించటం,

ఎక్కువ నైపుణ్యంతో ప్రత్యేక సాధనాల సహాయంతో చికిత్స అవసరమయ్యే లోగులకుగాను జిల్లా స్థాయిలో అన్ని వసతులూ కల వైద్య కేంద్రాలను అమర్చటం, పైమూడు వైద్య సౌకర్యాలను ప్రజలలో అందజేయటంలో, వీటి పథక సామర్థ్యం కలిగి సమిష్టిగా పనిచేసేటట్టు చూడడం, లోగులకి కాలయాపన, అనవసరపు ఇబ్బందులు కలుగకుండా త్వరితంగా ఒకచోటునుంచి మరొక కేంద్రానికి తీసుకు వెళ్లే ఏర్పాట్లు చేయడం, కొన్ని ముఖ్య అంశాలవలాంటివి ఏవి ఏవయినా సాంకేతిక బృందం ఏ ఇతర అంశాలను తమ నిర్ణయాలలో మార్పులను ఒత్తిడిచేసి జోక్యించకుండా మాడటం, తమ తమ ప్రత్యక్ష అనుభవాల దృష్ట్యా, ప్రజల అవసరాల దృష్ట్యా, ఈ విషయంలో జరుపబడిన పున పరిశీలనా కార్యక్రమాల ఫలితాలను దృష్టిలో ఉంచుకొని ఏర్పరచబడినవాడే కంతరత్రైనా మనం వైద్య సౌకర్యాల అమరికలో ముందంజ వేయుకలుగుతాము.

—డాక్టర్ కె వెంకటేశ్వరరావు.

చిత్ర విచిత్రం

స్టార్ ప్రొడ్యూసర్ ప్లాన్స్

నిర్మించే ప్రతి చిత్రం ప్రేక్షకుల ఆదరణ పొందడానికి గల కారణం వీసిటి అని స్టార్ ప్రొడ్యూసర్‌ని అడిగాను.

"ప్రజల మంచితనం. వారికి కావలసిన చిత్రాలను యివ్వడానికి ప్రయత్నిస్తున్నానన్న ఆనందాతిశయం, అన్నారు 'దిల్‌దార్' చిత్ర నిర్మాత.

ఈ మధ్య ఒక రోజున, సురేష్ అధినేతను వారి ఆఫీసులో కలిసినప్పుడు, ఉత్తర దేశం నుంచి వచ్చిన వందలాది ఉత్తరాలలో కొన్నిటిని చూపించారు. ఉత్తరాల సారాంశం "నాయుడు జీ, ఆప్‌సాల్‌కో తీన్ పిక్చర్ నిర్మాణ్ కరోగే", అనే అక్కినేని నరసన ఒక ప్రముఖ నటి వుంటుందని, స్టార్ ప్రొడ్యూసర్ వివరించారు.

ఆగస్టు ఒకటినుంచిమాటీలకు

సురేష్ ప్రొడక్షన్స్ అక్కినేని గారితో ఆగస్టు ఒకటి నుంచి ప్రారంభించనున్న చిత్రానికి ఆచార్య ఆత్రేయ, కె వి మహాదేవన్ ముఖ్య సాంకేతిక సారథులుగా వ్యవహరించ గలరని, శ్రీ నాయుడు చెప్పారు.

"మొరటోడు"!

ప్రముఖ హాస్య నటుడు నాగేష్ గారిని దర్శకుడుగా పరిచయం చేస్తున్న రామానాయుడుగారు, "మొరటోడు" చిత్రాన్ని ఆగస్టు రెండో భాగం నుంచి హైదరాబాద్‌లో ప్రారంభించే నిర్ణయాన్ని తీసుకున్నారు.



"దిల్‌దార్" చిత్రం సూపర్ హిట్ అయ్యింది. తెలుగులో 'సోగ్గాడు' చిత్రానికి వచ్చిన దానికి రెట్టింపు పేరు 'దిల్‌దార్'కు వచ్చింది. మీ తెలుగు చిత్ర నిర్మాణం ఎప్పుడు అని నాయుడుగారిని అడిగాను.

'ఆగస్టు నుంచి అక్టోబరు వరకు హైదరాబాదులో 'కాపురం' అన్నారు శ్రీ నాయుడు.

అక్కినేని చిత్రనాయిక

'నట సామ్రాట్' నటిస్తున్న భారీ వర్ణ చిత్రానికి కొత్తనటి కావాలి అని చేసిన పత్రికా ప్రకటన ప్రభావంగా ఒక అమ్మాయి ఎంపిక అయినట్టు రామానాయుడుగారు చెప్పి, ఆమె హీరోయిన్ పాత్రకు సరితూగదని—

ఈ చిత్రంలో జయసుధ, శమాప్రభ, నత్యనారాయణ, రాజబాబు, రావుగోపాలరావు, నాగేష్, అల్లురామలింగయ్య ముఖ్య పాత్రధారులని నాయుడుగారు చెప్పారు.

సంవత్సరాని కొక హిందీ చిత్రం

ఇకపై సంవత్సరానికి ఒక హిందీ చిత్రం నిర్మించే ఉద్దేశ్యం సురేష్ అధినేతకు ఏర్పడింది. 'పేవాసగాళ్లు' చిత్రాన్ని హిందీలో, బాపయ్య దర్శకత్వంలో నిర్మించ గలరని తెలుస్తూంది.

—శ్రీనివాస్.

బెజవాడ

'ఏడుపుసీను అయిపోయింది సార్! మీరిక లోపలికి వెళ్లొచ్చు!'

దినఫలం

17-5-77 మంగళవారం

శక సం 1899 వైశాఖ మాసం 27

మేషం : వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

వృషభం : కుటుంబ వ్యవహారాల్లో శ

మే 31 లోగా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకపోతే ప్రత్యక్ష కార్యాచరణ

హైదరాబాదు, మే 16 : ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న ఉదాసీన వైఖరికి అసంతృప్తి వెల్లడిస్తూ ఈ నెల 31 లోగా అన్ని సమస్యలు పరిష్కరించని ఎడల ఉపాధ్యాయులు ప్రత్యక్ష కార్యాచరణకు దిగవలసి వస్తుందని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య హెచ్చరించింది. సమాఖ్య కార్యవర్గ సంఘ సభ్యులతో ముఖ్యమంత్రి ఏప్రిల్ 9 తేదీన చర్చించినపుడు సమస్యలను పరిష్కరిస్తామని హామీ నిచ్చిన సంగతి గుర్తు చేసింది. సమాఖ్య సమావేశం 11వ తేదీన విజయవాడలో జరిగినది. సమాఖ్య కార్యదర్శి శ్రీ సింగరాజు రామకృష్ణయ్య అధ్యక్షత వహించారు. కన్వీనరు శ్రీ ఎ. శ్యామసుందరరావు నివేదిక విన్పించారు. ఆ నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఎమర్జెన్సీ కాలంలో ముందుగానే ఉద్యోగ విరమణ చేయవలసి వచ్చిన ఉపాధ్యాయులను, ఇతర సిబ్బందిని తిరిగి ఉద్యోగాలలో చేర్చుకోవాలని సమావేశం కోరింది. హామీ ప్రకారం నిర్ణయించబడిన ఉపాధ్యాయులను విడుదల చేయవలసిందిగాను, వారిపై కేసులు ఎత్తివేయాలని సూచించింది.

నిర్బంధ డిపాజిట్ రద్దును హర్షిస్తూ రెండవ వాయిదా మొత్తాలను పి.ఎఫ్.కు జమ కట్టడాన్ని విరమించింది. నిల్వ వుండిన మొత్తాలను పూర్తిగా తిరిగి ఇచ్చివేయమని తెలిపింది. ఇంకా ఈ క్రింది తీర్మానాలు ఆమోదించింది.

ఉపాధ్యాయులకు కేంద్ర వేతన స్కేళ్ళు అమలు చేయాలి. సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుల స్కేలును భాషా పండితుల రెండవ గ్రేడుకు సమంగా సవరించాలి. జూనియరు లెక్చరర్లకు బదిండ్లు, పైదిలకు అనుభవం వుంటే రు. 700—1600 స్కేలును, అలాకు లేనట్లయితే రు. 530—1050 స్కేలును వర్తింపజేయాలి. బాపిరాజు ధర్మసంస్థ పాఠశాలల్లో తొలగించబడిన ఉపాధ్యాయేతర సిబ్బంది 16 గురిని తిరిగి చేర్చుకోవాలి. ప్రైవేటీకరణ పాలన క్రింద వుండిన 24 మహాపాల తాలూకు జీతాలను ఉపాధ్యాయులకు చెల్లించాలి. పంచాయతీ రాజ్ శాఖ నెం. 429 ఉత్తర్వును ఉపసంహరించాలి. ఉపాధ్యాయ సంఘాలను సంప్రదించకనే బదిలీలు చేయాలి.

ఇంకా ప్రమోషన్లు, ఇంటి అద్దె భత్యం మొదలగు వాటిని గురించి కూడా తీర్మానాలు చేసింది. ఏప్రిల్‌లో సాగించిన రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న వందలాది ఉపాధ్యాయులను అభినందించింది. పోరాటంలో పాల్గొన్న ఉపాధ్యాయ ఎం. ఎల్. సీల తొలగింపును హర్షించింది. సమాఖ్యలో చేరి పటిష్టం చేయవలసిందిగా వివిధ ఉపాధ్యాయ సంఘాలకు విజ్ఞప్తి చేసింది.

భద్రాచలం డివిజనులో బీడీ ఆకు తీత

భద్రాచలం, మే 16 : బీడీ ఆకు కార్మికులకు, ఏజంట్లకు మధ్య ఒప్పందం కుదిరినందున భద్రాచలం డివిజనులోని 17 యూనిట్లలో 11 యూనిట్లలో సూత్రపాయ పని జరుగుతున్నదని బందరు శంకర్ రావు మారాయిగూడెంలో పత్రికల వారితో అన్నారు.

మిగతా 6 యూనిట్లలో అటవీశాఖ అధికారుల జోక్యం వల్ల ఒప్పందం కుదరలేదని ఆయన అన్నారు. వెంకటాపురం రేంజిలో 3, చెర్ల రేంజిలో 2, దుమ్ముగూడెం రేంజిలో 1, మొత్తం 6 యూనిట్లలో 6,500 స్కాందర్ల సంఘం ఆకు రావలసి యున్నదని, కోత ఆలస్యమైనందున ప్రభుత్వానికి సుమారు రు. 8 లక్షల దాకా నష్టం రావచ్చని ఆయన అన్నారు. (స్వ.వి.)

భావి లోతుచేస్తున్న ముగ్గురు కార్మికుల దుర్మరణం

హైదరాబాదు, మే 17: కరీంనగర్ జిల్లా జేశాలుపేటలో బావిలోతు చేస్తున్న కార్మికులపై బావి పైభాగం విరిగిపడగా 3 కరీదీర ముగ్గురు మరణించారు. మంథెన గౌడు పడ్డారు. గాయపడినవారిని లక్షుపత్రిలో చేర్చారు. మృతులదేహాలను బయటికి తీసేందుకు 10 లారీలు పట్టేని తతి తీయాల్సివచ్చింది. దర్యాప్తు జరుగుతోంది.

కొత్త కార్మిక సంఘాలు

హైదరాబాద్, మే 17: కార్మిక సంఘాల చట్టం క్రింద శ్రమ దిగువ సంఘాలు ఐదింటి నమోదు చేయబడ్డాయి.

హిందూపూర్ సమీపంలోని కిరికెర సూపర్ స్పిన్నింగ్ మిల్స్ కార్మికసంఘం, అధ్యక్షుడు: శ్రీ యస్. ఎర్రప్పరెడ్డి, సాధారణ కార్యదర్శి: శ్రీ ఎస్. తిరుమలస్వామి,

కడప జిల్లా పంచాయతీరాజ్య ఉద్యోగుల సంఘం, అధ్యక్షుడు : శ్రీ కె. సుబ్బన్న, సాధారణ కార్యదర్శి : శ్రీ కె. దానమయ్య.

కర్నూలు జిల్లా దోన్ పట్టణ కర్మాగారాల, దుకాణాల కార్మికుల సంఘం, అధ్యక్షుడు: శ్రీ కె. శ్రీరాములు, సాధారణ కార్యదర్శి: శ్రీ యస్. గిడ్డాజి.

గోదావరి గండి పూడ్చివేత: జూన్ 1 కితూర్పుడెల్టాకు నీరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 16: గోదావరి ఆనకట్టకు గత ఏడాది వర్షాకాలంలో పడిన గండిని పూడ్చివేసే కార్యక్రమం ఆదివారంనాటికి పూర్తి అయిందని, తూర్పు డెల్టా కాల్వకు జూన్ 1 నాటికి నీరు సరఫరా చేయబడుతుందని, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సోమవారం ఉదయం ఇక్కడ సచివాలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలియజేశారు.

గండి పని అనుకున్న ప్రకారం పూర్తి చేసిన ఇంజనీరింగ్ సిబ్బందిని, కంట్రాక్టర్లను ముఖ్యమంత్రి అభినందించారు. ఆనకట్టవద్ద గండి పడినచోట్ల గేట్ల నిర్మాణం కూడా పూర్తి అయిందని ఆయన చెప్పారు. గోదావరికి బరాజ నిర్మాణం ధవళేశ్వరం పాయ వైపున పూర్తి కావస్తోంది. గండిపడిన భాగంలో బరాజ పని పూర్తి అయింది. గేట్ల నిర్మాణం కూడా జరిగిందని ముఖ్యమంత్రి వివరించారు.

గోదావరి బరాజుకు గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం రు. 11 కోట్లు, వర్తమాన వంద త్సరంలో రూ. 11 కోట్లు కేటాయించింది. గండి పూడ్చివేత కార్యక్రమానికి కూడా బరాజ నిధులనే వ్యయపరచినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

గోదావరి ఆనకట్టకు గండి పడినందువల్ల గత ఏడాది తూర్పు జిల్లాకు మొదటి పంటకు నీటి సరఫరా పూర్తిగా జరగలేదు. గోదావరి నీటిని గొట్టాల ద్వారా తూర్పు జిల్లా కాలువలకు సరఫరా చేశారు. రెండవ పంటకు అసలు నీటి సరఫరా చేయలేదు.

చిత్తూరు జిల్లాలో హైస్కూళ్లు మూత పడకుండా చర్య: మంత్రి హామీ

(స్వకీయ విలేకరి)

చిత్తూరు, మే 16 : జిల్లాలో 13 హైస్కూళ్ళను జిల్లాపరిషత్ మూసివేస్తున్న నేపథ్యం పంచాయతీరాజమంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాసు దృష్టికి విలేఖరులు తీసుకురాగా వెంటనే మంత్రి పరిషత్ కార్యదర్శిని తమకు వివరాలు ఇవ్వవలసిందిగా కోరారు. ఈ హైస్కూళ్ళను మూసివేయకుండాను, స్థితి లుగ్గించకుండాను పిల్లను బట్టి ఏదయినా చేస్తామని విద్యాశాఖ అధికారులతో చర్చిస్తామని హామీ నిచ్చారు.

"ఈ ఏడాదిలో పాటశాలల ఉపాధ్యాయుల బదిలీలు జరగవు. నిరుడు బదిలీల విషయంలో అక్రమాలు ఏవయినా జరిగి వుంటే వాటిని సరిదిద్దుతాము. ఇక వృత్తిలో వున్న ఉపాధ్యాయులను పేద్దేరు చోట్ల నియమించడం జరుగకుండా చూస్తాము. అవిహామీ స్త్రీల బదిలీలు విషయంలో వారికి ఇబ్బంది లేకుండా శ్రద్ధ వహిస్తాము. ఉపాధ్యాయులు పరస్పరం ఇష్టపడి బదిలీలు కోరుకుంటే సానుభూతితో పరిశీలిస్తాము" అని చెప్పారు. ఇంకా ఇలా అన్నారు :

"పంచాయతీల ఎన్నికల తేదీలు గురించి మంత్రివర్గం తదుపరి సమావేశంలో నిర్ణయం జరుగుతుంది. క్రొత్త చట్టం ప్రకారం సర్పంచి అధ్యక్షుడు, పంచాయతీల అధ్యక్షులను ప్రజలే నేరుగా ఎన్నుకుంటారు."

"బదుగురు సభ్యులతో స్థాయీ సంఘం ఏర్పాటయింది. ఆ సభ్యులందరికీ వివిధ కమిటీలలో సభ్యత్వం వుంటుంది. అధ్యక్షులు ద్రవ్య వివయాల సంఘం అధ్యక్షులుగా వుంటారు. అందులో వివిధ స్థాయీసంఘాల అధ్యక్షులకు సభ్యత్వం వుంటుంది. అది ఒక చిన్నపైజు మంత్రిమండలి వలె పని చేస్తుంది."

"ఐ. ఎ. ఎస్. హోదాగల ప్రధాన నిర్వహణాధికారిని జిల్లాపరిషత్తుకు నియమిస్తాం. ఆయన అన్ని అభివృద్ధి కార్యకలాపాలను సమన్వయపరుస్తారు. అన్నిగ్రామాలలోను త్రాగునీటి సమస్య ఇక రెండేండ్లలో ప్రపంచబాంకు రు. 60 కోట్లు ఋణంతో పరిష్కారమవుతుంది. గొట్టపుబావులను సక్రమమయిన స్థితిలో వుంచుతాము. ప్రతి 50 బావులకు ఒక మెకానిక్‌ను నియమిస్తాము. ప్రతిజిల్లాకు ఒక మోటారు వాహనం అందుబాటులో వుంటుంది. ప్రస్తుతం యునిసెఫ్ పథకముతో 11 వాహనాలు వున్నాయి."

"గ్రామపంచాయతీలకు ఇతర చోట్లకు నిక్షేపించే ఎంటలపై పన్ను విధించే అధికారం ఇవ్వబడింది. అవిధంగా అవి తమ నిధులను అధికం చేసుకోవచ్చు."

"పలమనేరు పంచాయతీలో ఒకనెల రోజులలో రక్షిత నీటి వ్యవస్థ పథకం పూర్తిగా అమలవుతుంది. నిర్యుక్తి బిల్లులు కట్టని కారణంగా వీధి దీపాలకు సప్లయ్ కోత జరిగే అవకాశాలున్నందున ప్రభుత్వం తలసరి గ్రాంటును పాపలా నుంచి రూపాయకు పెంచింది."

కలెక్టరు శ్రీ రామకృష్ణయ్య బి. డి. ఒలు, స్పెషలాఫీసర్లతో మంత్రి జిల్లాపరిషత్ భవనంలో చర్చలు జరిపారు. అధికారులు గ్రామీణుల సమస్యలు అర్థం చేసుకోవాలని కోరారు. ప్రస్తుత ప్రధానమంత్రి గ్రామాల స్థితిగతుల బాగుపేత పట్ల ఎంతో ఆసక్తి కలిగి వున్నారని తెలిపారు. ఈ జిల్లాలో కూడా ప్రతి అధికారి ఒక గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత వహిస్తారని చెప్పారు.

ముఖ్య ప్రకటన

గుర్తింపుకార్డులు లుచ్చుటకు ఇప్పుడు విజయవాడ సిటీలో సిమ్యులేషన్ జరుగుచున్నది. సిమ్యులేషన్ చేయునప్పుడు ప్రకటన పత్రములు కాని, ప్రకటన పత్రములు పూర్తి చేయుటకుగాని ఎంక్వయిరీ ఆఫీసరుకు ఎట్టి పైకము చెల్లించ అవసరము లేదు. కార్డు స్వీకరించుటలో ఆలస్యము నివారణతరిగా చెల్లించవలసిన తంతువరకు ఎట్టి పైకము చెల్లించరాదు. పైకము అడగబడినచో 74376 టెలిఫోన్‌కు ఫిర్యాదు చేయవలెను.

సిటీ సప్లై ఆఫీసరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మేజర్ ప్రాజెక్టు డివార్టుమెంటు

సూపరింటెండింగ్ ఇంజనీర్‌వారి కార్యాలయం, ఎస్. ఎస్. కెనాల్స్ సర్కిల్, దర్శి అట్‌పాదిలి

టెండరు నోటీసు నెం. 2/79 7 తేది 5-5-1977

Dis No 917/M dated 5-5-197

టెండరు షెడ్యూళ్లకు ఇచ్చినముగాయున్న టెండర్లు [illegible] ఉదయము సమర్పించాలి.

ఈ క్రింద తెలిసిన పనులకు లంప్సం కాంట్రాక్టు పద్ధతిలో రిజిస్టర్డ్ క్లాసు—III వారియు ఆపైతరగతులు కలిగిన సివిల్ కాంట్రాక్టర్లు ప్రసిద్ధసంస్థల వారియు సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎస్. ఎస్. కెనాల్స్‌సర్కిల్, దర్శి అట్‌పాదిలి, ప్రకాశం జిల్లా ఆంధ్రప్రదేశ్ వారిచేతనున్నట్టి కాంట్రాక్టర్లనుండి సీలుచేసి టెండర్లు, 14—6—1977 సా. 3—00 గంటల వరకు సూపరింటెండింగ్‌ఇంజనీర్, ఎస్. ఎస్. కెనాల్స్‌సర్కిల్, దర్శి, అట్ పాదిలి, ప్రకాశంజిల్లా, ఆంధ్రప్రదేశ్‌వారిచే 14—6—1977 సా.3—00 గంటలవరకు స్వీకరించబడి అదేరోజు సా. 3—30 గంటలకు తెరువబడును.

వరుస క్రమము	పనియొక్క పేరు	ధరావతు డిపాజిటు	పే అండ్ అకౌంట్సు ఆఫీసరు	టెండరు షెడ్యూలు కాలవ్యవధి	కాంట్రాక్టు కాలవ్యవధి	టెండరు పెట్టుటకు అర్హతగల కాంట్రాక్టరు
1	2	3	4	5	6	7
1.	దర్శి బ్రాంచి కెనాల్ కి. మీ. 1.609 నుండి కి.మీ. 2.413 వరకు [మైలు 1/0+0 నుండి మై 1/4+0] వరకు త్రవ్వకము.	8700	పి. వి. ఓ. ఎస్. ఎస్. ఎస్. ఒంగోలు	63	12 నెలలు	రెండవతరగతి ఆపైన
2.	దర్శి బ్రాంచి కెనాల్ కి.మీ. 2.413 నుండి కి.మీ 3.208 [మై 1/4+0 నుండి మై. 2/0+0] వరకు త్రవ్వకము.	4400	డిటో	63	12 నెలలు	మూడవ తరగతి ఆపైన
3.	దర్శి బ్రాంచి కెనాల్ కి.మీ. 4.424 నుండి కి.మీ. 4.828 [మై 2/6+0 నుండి మై 3/0+0] వరకు త్రవ్వకము.	7900	డిటో	63	12 నెలలు	రెండవ తరగతి ఆపైన
4.	దర్శి బ్రాంచి కెనాల్ కి. మీ. 8.047 నుండి కి.మీ. 8.818 [మై 5/0+0 నుండి మై. 5/3+550] వరకు త్రవ్వకము.					
	[ఎ] పనిరీతి— దర్శి బ్రాంచి కెనాల్ కి.మీ.8.047 నుండి కి.మీ. 8.449 [మై 5/0+0 నుండి మై. 5/2+0] వరకు త్రవ్వకము.	5000	డిటో	63	12 నెలలు	మూడవతరగతి ఆపైన
	[బి] పనిరీతి—దర్శి బ్రాంచి కెనాల్ కి.మీ. 8.449 నుండి కి.మీ. 8.818 [మై. 5/2+0 నుండి మై 5/3+550] వరకు త్రవ్వకము.	3600	డిటో	63	12 నెలలు	మూడవతరగతి ఆపైన
5.	దర్శి బ్రాంచి కెనాల్ కి. మీ. 8.818 నుండి కి.మీ 9.656 [మై 5/3+550 నుండి మై 5/7+042] వరకు త్రవ్వకము.					
	[ఎ] పనిరీతి— దర్శి బ్రాంచి కెనాల్ కి. మీ. 8.818 నుండి కి.మీ 9.253 [మై 5/3+550 నుండి మై. 5/5+592] వరకు త్రవ్వకము.	4500	డిటో	63	12 నెలలు	మూడవ తరగతి ఆపైన
	[బి] పనిరీతి దర్శి బ్రాంచి కెనాల్ కి.మీ. 9.253 నుండి కి.మీ. 9.656 [మై. 5/5+592 నుండి మై 5/7+042] వరకు త్రవ్వకము.	6700	డిటో	63	12 నెలలు	మూడవతరగతి ఆపైన
6.	దర్శి బ్రాంచి కెనాల్ కి.మీ. 9.656 నుండి కి.మీ 10.373 [మై 5/7+042 నుండి మై. 6/3+372] వరకు త్రవ్వకము.	12400	డిటో	63	15 నెలలు	రెండవ తరగతి ఆపైన
7.	దర్శి బ్రాంచి కెనాల్ కి.మీ. 15.904 నుండి కి.మీ 16.770 [మై. 9/7+042 నుండి మై. 10/3+253] వరకు త్రవ్వకము.					
	[ఎ] పనిరీతి— దర్శి బ్రాంచి కెనాల్ కి.మీ 15.904 నుండి కి.మీ. 16.294 [మై 9/7+042 నుండి మై 10/1+253] వరకు త్రవ్వకము.	3600	డిటో	63	12 నెలలు	మూడవతరగతి ఆపైన
	[బి] పనిరీతి— దర్శి బ్రాంచి కెనాల్ కి. మీ. 16.294 నుండి కి.మీ. 16.770 [మై. 10/1+253 నుండి కి.మీ. 10/3+253) వరకు త్రవ్వకము.	4700	డిటో	63	12 నెలలు	మూడవ తరగతి ఆపైన
8.	దర్శి బ్రాంచి కెనాల్ కి.మీ. 16.770 నుండి కి.మీ 17.70 [మై 10/3+253 నుండి మై 11/1+351] వరకు త్రవ్వకము.					
	[ఎ] పనిరీతి— దర్శి బ్రాంచి కెనాల్ కి.మీ 16.770 నుండి కి.మీ 17.300 [మై 10/3+253 నుండి మై 10/6+021] వరకు త్రవ్వకము.	3300	డిటో	63	12 నెలలు	మూడవతరగతి ఆపైన
	[బి] పనిరీతి— దర్శి బ్రాంచి కెనాల్ కి.మీ. 17.300 నుండి కి.మీ 17.70 [మై 10/6+021 నుండి మై 11/1+351)	5200	డిటో	63	12 నెలలు	మూడవతరగతి ఆపైన
9.	దర్శి బ్రాంచి కెనాల్ కి.మీ. 22.438 నుండి కి.మీ 23.243 [మై 13/7+351 నుండి మై. 14/3+351] వరకు త్రవ్వకము.	5700	డిటో	63	12 నెలలు	మూడవతరగతి ఆపైన
10.	దర్శి బ్రాంచి కెనాల్ కి.మీ. 23.243 నుండి కి.మీ 24.048 [మై. 14/3+351 నుండి 14/7+351] వరకు త్రవ్వకము.	4630	డిటో	63	12 నెలలు	మూడవతరగతి ఆపైన
11.	దర్శి బ్రాంచి కెనాల్ కి.మీ. 24.852 నుండి కి.మీ 26.461 [మై 15/0+351 నుండి మై.16/3+351] వరకు త్రవ్వకము.					
	[ఎ] పనిరీతి— దర్శి బ్రాంచి కెనాల్ కి. మీ. 24.852 నుండి కి.మీ. 23.347 మై.15/3+351 నుండి మై 15/6+021] వరకు త్రవ్వకము.	5300	డిటో	63	12 నెలలు	మూడవతరగతి ఆపైన
	[బి] పనిరీతి దర్శి బ్రాంచి కెనాల్ కి.మీ. 25.347 కి.మీ. 26.461 [మై 15/6+021 నుండి 16/3+351] వరకు త్రవ్వకము	4500	డిటో	63	12 నెలలు	మూడవతరగతి ఆపైన

టెండరు డాకుమెంట్లు సరఫరాకొరకు దరఖాస్తులను సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎస్. ఎస్. కెనాల్స్ సర్కిల్, దర్శి అట్‌పాదిలి, ప్రకాశంజిల్లా ఆంధ్రప్రదేశ్ వారికి పంపుకొనవలెను. పదరు దరఖాస్తుతోబాటు పేఅండ్ అకౌంట్సు ఆఫీసర్, ఎస్. ఎస్ ప్రాజెక్టు, ఒంగోలు వారిపేర్న, పైన 4వ కాలంలో సూచించిన టెండరు పారమం బరీదును తీసికున్న బ్యాంకు డ్రాఫ్టు మరియు, కిఫ్రిస్టేషనుకు సంబంధించిన రుజువుల, జతపరిచి 30—5—1977 తేది సా. 5—00 గంటలలోపు సూపరింటెండింగ్ ఇంజనీర్ వారికి చేరునట్లు పంపవలెను. టెండరు షెడ్యూళ్ళు అన్ని పనులలోనూ 6—6—77 నుండి 8—6—77 వరకు సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎస్. ఎస్. కెనాల్స్ సర్కిల్, దర్శి అట్‌పాదిలి, ప్రకాశంజిల్లా, ఆంధ్రప్రదేశ్‌కు ఆఫీసులో జారీ చేయబడును. ఏ కారణము చూపకుండా ఏ టెండరునైనను లేక అన్ని టెండర్లను నిరాకరించే హక్కు సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్. ఎస్. సర్కిల్, దర్శి అట్‌పాదిలి ప్రకాశంజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారు కలిగియున్నారు. టెండరు షెడ్యూళ్ళు జారీచు ఎట్టి పరిస్థితిలో తిరిగి యివ్వబడదు.

(సం) సి. వి. సుబ్బారాయుడు,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఎస్. ఎస్. కెనాల్స్, దర్శి, అట్‌పాదిలి.

తేది 5—5—77

జంటనగరాలలో సినిమాలు

తెలుగు:— జీవితనౌకా— శాంతి, కమల్, మీనా, శోభన, పాలడైరీ. ఆలుమగలు— బసంత్. బంగారు బొమ్మలు— సుదర్శన్ 70, చిత్రాంజలి. ఆడపిరాముడు— వెంకటేశ్, అజంతా దానవీరశూరకర్ణ— విజయలక్ష్మి, నర్తకి. స్నేహం — జగత్. సావాసగాళ్లు — బాలాజీ. అందమే ఆనందం— ప్రభాత్, అంజలి. కన్య కుమారి— సుదర్శన్ 35, అలంకార్, సిరిసిరిమువ్వ — అమర్. కల్పన— దీపక్, రాజేశ్వర్. స్వామి అయ్యప్ప— వంగం. దేశోద్ధారకులు— రీగల్. నర్తనశాల —నోబుల్. రామరాజ్యంలో రక్తపాతం — ఫ్రెండ్స్.

హిందీ:— ఖాని— జమ్మూద్. గోపి— నవరంగ్, టివోలి, ఆలాప్—రామకృష్ణ 35, ఆశా, సంగీత్. సీతా అవుర్ గీతా— మనోహర్ ధరమ్‌వీర్—రామకృష్ణ 70, నటరాజ,అల్కా. ఉధార్ కా సిందూర్— మినర్వా, క్రిష్ణా. ఖైదీ— లత. అబ్ క్యాహోగా— విక్రాంతి. ఆన్‌మోల్ గడీ— సాగర్. "కమ్ కిష్"— రహత్‌మహల్. పాపు అవుర్ పైతాన్ — పాలెస్. జీల్‌కే ఉస్‌పార్— డ్రీంలాండ్. మజబూర్— ప్రకాష్. లైలామజ్ను— దిల్ షాద్. ఫకీర — శారద. కాలాసోనా — శ్రీశాయి. మదర్ ఇండియా— అశోక్. నాగిన్—కల్పన. జమూరా అవుర్ జానీ—స్వామి కర్మ — రాయల్, సుధ, ప్రశాంత్. దీవార్— శామ్.

ఇంగ్లీషు:— ది గోల్డెన్ వోయజ్ ఆఫ్ సింద్‌బాద్— లిబర్టీ. 11 హాల్ హౌస్. లైట్ హౌస్. జగ్గర్‌నాట్— శ్రీనివాస 35. డర్టీ హారీ— స్కైలైన్. ది గాంబ్లర్— పూజా.

ఉదయం సినిమాలు

తెలుగు:— కోడెనాగు— శాంతి. చండీరాణి— మీనా. చేపుడుచేసిన మనుషులు— అప్సర. పట్టిందల్లా బంగారం— మిరర్యా. పరమానందయ్య శిష్యుల కథ— శోభన. పిచ్చిపుల్లయ్య— ప్రభాత్. నిప్పులాంటి మనిషి— లత. మాయదారి మలిగాడు— సుదర్శన్ 70, అంజలి. వాల్మీకి— సుదర్శన్ 35. దత్తపుత్రుడు— సంగం. కొదరాణి— వెంకటేశ. పసివానిపగ— అలంకార్. గోపుల గోపన్న—కల్పన. స్త్రీజన్మ— కమల్, విలువుదోపిడి— నోబుల్. పెద్దలు మారాలి— రహత్‌మహల్. లక్షాధికారి— రాజేశ్వర్, రాము— నర్తకి. నేనే మొనగాణ్ణి— దీపక్. జేమ్స్‌బాండ్ 777— బసంత్. మాయని గుర్తు— బాలాజీ. ఒక నారి పంద తుపాకులు — సాగర్.

హిందీ:— సీతా కా సంసార్— జమ్మూద్. బెహారూపియా— అజంతా. దాగ్—నటరాజ. జంగిగి— విక్రాంతి. త్రిమూర్తి— శ్రీనివాస 35. కాగజ్ కీ నావ్— నవ్‌రంగ్. ఆందీ— అశోక్, ప్రశాంత్. ముక్తి—దిల్‌షాద్. బాజీగర్—స్కైలైన్. ఏ రాత్ ఫిర్‌నా ఆయ్ గీ—పాలెస్.

ఇంగ్లీషు:— బిగ్ స్టేషన్ జీబ్రా—సంగీత్. ఇంటర్‌సెప్ట్ అండ్ కిల్ జంగిల్‌బాయ్— లిబర్టీ.

న్యూఢిల్లీ, మే 16: అఖిల భారత ఆహార ధాన్య వర్తకుల సంఘం సమాఖ్య మేనేజింగ్ కమిటీ మే20న ఢిల్లీలో సమావేశమవుతుంది. ఇటీవల కాలంలో పెరిగిన ఆహార ధాన్యాలు, తదితర సరుకుల ధరలను తగ్గించటానికి తీసుకోవలసిన చర్యలను గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు.

మార్కెట్ ధరలు

హైదరాబాద్‌లో మూసెగింజల ధరలు

హైదరాబాద్ మే 16

మూసె గింజల మార్కెట్టులో ఈ క్రింద కొట్టింగ్ ధరలు జరిగాయి.

మామిడపగింజలు	100 కి. రు.	281—00
,, మూసె	10 కి. రు.	63—00
,, పిప్పి	70 కి. రు.	45 00
తెలుగుపగింజలు	80 కి. రు.	35 — 00
,, మూసె	10 కి. రు.	88—00
,, పిప్పి	70 కి. రు.	125—00

హైదరాబాద్‌లో గ్రుడ్డ ధర

హైదరాబాద్, మే 16: హైదరాబాద్ మార్కెట్‌లో నేడు కోడిగుడ్ల ధర డజన్ కి రు. 3—70

బొంబాయి మార్కెట్

బొంబాయి మే 16

కండి రెడి		.996
కండి (ఫ్యాక్ట్ కాంట్రాక్ట్)		
స్పెక్టమ్ (916)	రు. 1287	రు. 1292
,, (916	రు. 1287	రు. 1292
కొండర్కు బంగారు	రు. 609	రు. 608

మూసెలు మూసె విత్తు ధరలు —

పేరుపడిన బోల్డ	రు.	227—00
కాటన్	రు.	230—00
మూసె	రు.	94—00
ఆముదాల చిప్పలు	రు.	193—00
,, బోల్డ	రు.	178—00
,, మూసె	రు.	79—00
ఆముదాల పప్పు	రు.	142—00
,, బోల్డ	రు.	139—00
మూసె మొదటి పప్పు	రు.	68—50
,, బోల్డ	రు.	62—50
బాకర్ కొట్టింగు వెండి (కిలో)	రూ.	1260—00

కొంగ్లి పసుపు మార్కెట్

సాంగ్లి, మే 16: అక్కడ పసుపు మార్కెట్‌లో నేటి 100 కిలోగ్రాం. వారా పుష్కలం: ఫ్రీ రు. 575—00
1977 కు కాంట్రాక్ట్ 521—00
అల్పధరకం రు. 533—00
అతిఉత్కృష్ట రు. 521—00
క్లోజింగ్ రు. 533 00

అనంతపురం జిల్లా దుర్భిక్ష పరిస్థితి

హైదరాబాదు, మే 16 : అనంతపురం జిల్లా ప్రజలు తీవ్ర దుర్భిక్షాన్నెదుర్కొంటున్నారని నిరుడు వర్షాలు బొత్తిగా కురవనందున పిత్రనాలు వేయడం కూడా జరుగలేదని ఎం. ఎల్. సి. శ్రీ సూర్యప్రకాశరెడ్డి జనతాపార్టీ జిల్లాశాఖ కార్యదర్శి శ్రీ పి. బుగ్గన్న ఒక ప్రకటనలో తెలిపారు.

"పశుగ్రాసం, త్రాగునీరు రైతులకు సమస్యగా మారాయి. రైతుల ఆర్థిక స్థితి అధ్వాన్నమవుతున్నది. ఈ క్లిష్ట స్థితిలో ప్రభుత్వ సహకార కేంద్ర బాంకులు ఋణాల వసూళ్ళు నిలుపు చేయాలి కాని భూమి తనఖా బాంకు వారు ఋణాల వసూళ్లకై పత్రిదీ చర్యలు సాగిస్తున్నారు. జిల్లా కలెక్టరు రాష్ట్ర భూమి తనఖా బాంకు చెయిర్మన్‌లను కలుసుకుని విన్నవించగా వారు తమ అశక్తత చెప్పడంచారు.

"కనుక ప్రభుత్వము, రిజర్వు బాంకు సత్వర చర్య గైకొని ఋణాలు వసూళ్ళు నీడాది పాటు వాయిదా వేయాలని పారిజన రైతులు, ఇతర పెనుకబడిన తరగతుల రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు. గనుక ప్రభుత్వం వారిని ఆదుకోవాలి."

నైరోబీలో కుంభవృష్టి : 100 మంది మృతి

నైరోబి, మే 16 : కెన్యాలో 25 సంవత్సరాలలో ఎప్పుడూ లేనంతటి కుంభవృష్టి, పలితంగ వరదలు ముంచెత్తి వందమంది నైగా మరణించారని తెలియవచ్చింది. అనేక వేలమంది నిర్వాశయులై తిన్నానికి అన్నము కట్టుకోడానికి బట్టలేక ఇల్లాడిపోతున్నారు.

రోజులతరబడి కుండపోతగా కురుస్తున్న వర్షానికి నైరోబి నగరం తీవ్ర నష్టానికి గురి అయింది.

నైరోబి అగ్నిదళాధిపతి శ్రీ జార్జి ముచిరీ సహాయ సంఘ సమావేశంలో మా గ్రామాలు ఒక్క నగరంలోనే 30 మంది దాకా మరణించి వుండవచ్చునని తెలియజేశారు. వరదల నైరోబిలో 21 వేల మంది నైగా నిర్వాశయులైనవారని సాంఘిక కార్యకర్త లెచెక్కాచెగే చెప్పారు.

చాలా కట్టాలు కొట్టుకుపోయాయని ఆయన తెలిపారు.

అందరికీ ఉద్యోగాలు: మహారాష్ట్ర పథకం

బొంబాయి, మే 16 ఉద్యోగరహిత వధకానికి చట్టబద్ధమైన ప్రతిపత్తిని కల్పించేందుకుగాను ప్రభుత్వం త్వరలో ఒక శాసనాన్ని చేయగలదని మహారాష్ట్ర, ముఖ్యమంత్రి శ్రీ వసంత్ దాదా పాటిల్ ప్రకటించారు. ఈ పథకం ప్రకారం దేహదార్ఢ్యం గల వారందరికీ కాయకష్టంతో కూడిన ఏదో ఒక పని కల్పించబడుతుంది.

కార్మికులందరికీ 8.33 శాతం బోనస్ చెల్లించడానికి వీలు కల్పించవలసిందిగా కేంద్రాన్ని కోరాలని కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు పాటిల్ చెప్పారు.

కోల్ కెమికల్ కాంప్లెక్స్‌లో సిబ్బంది నియామకం: కార్మికనాయకుని విమర్శ

మంచిర్యాల, మే 16: కేంద్ర ప్రభుత్వ సహాయంతో రామకృష్ణాపూర్‌లో నిర్మింపబడే కోల్ కెమికల్ కాంప్లెక్సులో స్థానిక కార్మికులను కాకుండా ఇతర రాష్ట్రాల వారిని నియమిస్తున్నారని కార్మిక నాయకుడు శ్రీ ఎ. రమురాములు ఒక ప్రకటనలో తెలిపుతూ ఈ ప్లాంటులో కనీసం కన్‌స్ట్రక్షన్‌పనులకుకూడా సానికులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదనీ కనీస వేతనాలు చట్టాన్ని పాటించటం లేదనీ వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానం ప్రకారం రు. 1000 జీతం లోపు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక తప్పక చదవండి

సంస్మరణ

నేమాని బుచ్చి వెంకట సూర్యనారాయణ

జననం : 26-1-1958.
మరణం : 16-5-1976.

బాబూ,
నీవే లోకాల్లో ఉన్నా నీఆత్మకు శాంతి చేకూరాలని వాంఛిస్తూ అనుక్షణం నీ దివ్య స్మృతులను తలచుకుంటూ జీవిస్తున్న

నీ,
తండ్రి: డా. నేమాని రామారావు
తల్లి: నేమాని సావిత్రి
అక్క: పెక్కంటి ఉషారాణి
చెల్లెలు: నేమాని అనూరాధ
బంధు మిత్రులు.

అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ, తెనాలి.

టెండరు నోటీసు

తుగ్గిరాల మార్కెటు యార్డులో యీ దిగువ తెల్పిన పనులు చేయుటకు వేరువేరు సీలుచేసిన టెండర్లు ఆహ్వానించడ్డ కాంట్రాక్టర్ల సమక్షంలో 27—5—77 మధ్యాహ్నం 12 గంటల సమయ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సీలుచేసిన టెండర్లు స్వీకరించబడి బహిరంగ వేలం 2 గంటలకు వరకు టెండర్లు అప్పుడు హాజరై యున్న టెండరు దారుల సమక్షంలో తెరువబడును

క్రమసంఖ్య	పనిపేరు	అ.	పనిపూర్తి కాలపరిమితి నెలలు	కాంట్రాక్టు కాలపరిమితి	టెండరు పెడ్డలి కాలము	టెండరు షెడ్యూల్ ఖరీదు
1.	యార్డులో పెయింటు చేయుటకు. [క్వార్టర్లు] పిల్లు I పిల్లు II	రు. 1550	1నెల	వర్క్ ఆర్డర్		20

టెండరు షెడ్యూలు మరియు దరఖాస్తులు అగ్రికల్చరల్ మార్కెటు కమిటీ ఆఫీసు నందు తేది 20—5—77 నుండి 22—5—77 వరకు ఉదయం 11 గం.నుండి సాయంత్రం 4 గంటల వరకు ఖరీదు తెల్పించి పొందవచ్చును. దీనికుముందు-తెలియజేయి వాలు మరియు టకుగాని రద్దు చేయుటకు అధికారములుకలవు. టెండరు షెడ్యూలు కొన్నవెంటనే పరిస్థితులోను తిరిగి యివ్వబడదు. పిలిచిన టెండరులు అధికం కలిగియున్న వేళ యందు తెలిసికొనవచ్చును.

(సం.) ఎల్. వెంకటేశ్వర్లు, బి. ఏ.
సెక్రటరీ,
అగ్రికల్చరల్ మార్కెటుకమిటీ, తెనాలి.

స్వర్గీయ రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ 72 వ జయంతి సందర్భంలో గత శుక్రవారం ఢిల్లీలో జరిగిన సభ వేదికపై శ్రీయుతులు ఫ్రాంక్ ఆంథోనీ, హెచ్. ఎస్. బహుగుణ, మౌలానా సయ్యద్ అబ్దుల్‌రబ్బీ, పి. వి. నరసింహారావు, సికందర్ భక్త్,

ఫక్రుద్దీన్ దేశసేవ: నగర సభలలో ప్రశంసలు

హైదరాబాద్, మే 16 : స్వర్గీయ మాజీ రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ 72వ జయంతి ఉత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ జాతీయ సమన్వయ సంఘం వారు ఇక్కడి హైదరాబాద్ మార్టిన్ ఇన్‌స్టిట్యూట్‌లో మే 13న జాతీయ సమన్వయ దినోత్సవాన్ని జరిపారు.

గృహ నిర్మాణ మంత్రి శ్రీ పి. ధర్మారెడ్డి ముఖ్య అతిథిగా కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ సయ్యద్ ఖుర్షీద్ హసన్ సభకు అధ్యక్షత వహించారు.

నగర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ బి. కృష్ణ, శాసన మండలి సభ్యుడు శ్రీ మౌలానా అబూ యూసఫ్, యువజన కాంగ్రెసు నాయకుడు శ్రీ బి. కివన్ సింగ్ శ్రీ ఎస్. కె. అప్‌జలుద్దీన్ ప్రభృతులు శ్రీ ఫక్రుద్దీన్ జీవిత విశేషాలను గురించి సభలో ప్రసంగించారు.

శ్రీ అహ్మద్ జీవిత విశేషాలకు సంబంధించిన ఒక పుస్తకాన్ని ముద్రించాలని, ఆయన స్మృత్యర్థంగా ఇన్‌స్టిట్యూట్‌ను నెలకొల్పాలని సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు.

శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ 72వ జయంతోత్సవం సందర్భంగా జాతీయ విద్యార్థి యూనియన్ ఆధ్వర్యాన కూడా గాంధీ భవన్‌లో ఆదివారం ఒక సమావేశం జరిగింది. విద్యార్థి యూనియన్ సభ్యులు, సోషిలిస్టు యూత్ ఫోరం సభ్యులు శ్రీ అహ్మద్ జాతికి చేసిన సేవలను ప్రస్తుతించారు. జాతీయ విద్యార్థి సంఘం రాష్ట్ర విభాగం అధ్యక్షుడు శ్రీ జలీల్ పాషా [illegible] శ్రీ దేవరస్ చెప్పారు.

జె. పి. త్వరగా కోలుకోడానికి నగరంలో ప్రార్థనలు

హైదరాబాదు, మే 16 లోక్‌నాయక శ్రీ జయ ప్రకాశ్ నారాయణ త్వరగా కోలుకునేందుకు గాను నగరంలో ఆదివారం నాడు ప్రార్థనలు జరిగాయి.

హైదరాబాదు స్వాతంత్ర యోధుల ఫోరం కార్యవర్గం సమావేశమై స్వాతంత్ర్య యోధులలో గొప్పవాడు, రెండవ స్వాతంత్ర్య సంగ్రామ జనకుడు' అని శ్రీ జయప్రకాశ్‌ను అభినందిస్తూ తీర్మానించింది. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యాలకు ఆయన చేసిన సేవలను అందులో ప్రస్తుతించారు.

ఆయన జీవిత కాలంలోనే సంపూర్ణ క్రాంతిని ఆయన సాధించేందుకు వీలుగా ఆయనకు పరమేశ్వరుడు దీర్ఘాయువునిచ్చి కాపాడాలని ప్రార్థించింది. సమావేశానికి శ్రీ వి. హెచ్. దేశాయి అధ్యక్షత వహించారు.

ఉద్యోగ విరమణ కాలానికి ముందే రిటైరైన రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంఘం, లోహియా విచార మంచ్, తెలంగాణా ఉద్యోగుల సంఘం ఇతర కార్మిక సంఘాలు కలిసి "జె. పి. ఆరోగ్య దినం" పాటించి ప్రార్థనలు చేశారు.

విచారణ జరుపని నక్సలైట్ల విడుదల: శ్రీ దేవరస్ విజ్ఞప్తి

కొచ్చిన్, మే 15 : విచారణ జరుపకుండా నిర్బంధంలో వున్న నక్సలైట్ల నందరినీ విడుదల చేయాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం సర్‌సంఘ్ చాలక్ శ్రీ బాలాసాహెబ్ దేవరస్ కోరారు.

నక్సలైట్లుగా అరెస్టు చేయబడిన వారిలో సగం మంది అసలు నక్సలైట్లే కారని ఆయన శనివారం నాడు ఇక్కడ విలేకరుల సమావేశంలో చెప్పారు.

ఉగ్రవాదులైన నక్సలైట్లను కూడా విచారణ జరుపకుండా నిర్బంధంలో వున్నారు. అధికారులు వారిమీద ఆరోపణ పత్రాలు [illegible] శ్రీ దేవరస్ చెప్పారు.

విచారణ లేకుండా నిర్బంధంలో వుంచే విధానానికి శ్రీ ఆర్. ఎస్. ఎస్. వ్యతిరేకమని ఆయన తెలిపారు.

ధనిక, నిర్ధనిక దేశాల మధ్య తేడా: వాజపేయీ హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 16 : అంతర్జాతీయ ఆర్థిక సహకారంపై మే 30న పారిస్‌లో ప్రారంభం అవుతున్న సమావేశంలో ఐరోపా ఆర్థిక సమాజం, వర్ధమాన దేశాల న్యాయ సమ్మతమైన ఆశలను సఫలం చేయటంలో దూరదృష్టిని, ధైర్యాన్ని ప్రదర్శిస్తుందని భారతదేశం ఆశిస్తున్నట్లు విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ అటల్ బిహారీ వాజపేయీ వ్యక్తం చేశారు.

పారిస్ మహాసభ, తుది సమావేశంలో పాల్గొనే భారత ప్రతినిధి బృందానికి శ్రీ వాజపేయీ నాయకత్వం వహిస్తారు. ఈ మహాసభలో యింతవరకు జరిగిన పురోభివృద్ధి దురదృష్టవశాత్తు పరిమితంగా వున్నదని ఆయన చెప్పారు.

నిర్దిష్టమైన, అర్థవంతమైన హామీలను ఆమోదించటానికి కొన్ని అభివృద్ధి చెందిన దేశాలు అయిష్టంగా వున్నట్లు తాము గమనించామని ఆయన అన్నారు. అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల మధ్య విస్తృతం అవుతున్న అంతరాన్ని తగ్గించటానికి ఉచితమైన చర్యలు తీసుకుంటే తప్ప ప్రపంచ సుస్థిరత, అభివృద్ధి దెబ్బతినవచ్చునని భారత దేశం దృఢంగా విశ్వసిస్తున్నదని శ్రీ వాజపేయీ హెచ్చరించారు.

ఐరోపా ఆర్థిక సంఘం తాలూకు విదేశీ సంబంధాల విభాగం ఉపాధ్యక్షుడు శ్రీ విల్ హెల్మ్ హోఫర్ కాంప్ గౌరవార్థం తాము ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ శ్రీ వాజపేయీ యీ సూచనలు చేశారు. శ్రీ హోఫర్‌కాంప్ శనివారం ఉదయం యిక్కడికి వచ్చారు. ఆయన యిక్కడ మూడు రోజులుంటారు. భారతదేశానికి అభివృద్ధి సహాయం అందిస్తున్న దేశాలలోను, భారత వ్యాపార భాగస్వాములలోను పెద్దదైన ఐరోపా ఆర్థిక సమాజంతో సంబంధాలకు భారత దేశం ప్రత్యేక ప్రాధాన్యం యిస్తున్నదని విదేశీ వ్యవహారాల మంత్రి చెప్పారు.

ఈ సహాయం భారతదేశానికి ఎంతో విలువైనదని శ్రీ వాజపేయీ, శ్రీ హోఫర్ కాంప్‌కు చెప్పారు. "మా హృదయపూర్వకమైన కృతజ్ఞతను వ్యక్తపరచటానికి యీ అవకాశాన్ని తీసుకొనగోరుతున్నాను" అన్నారు.

"భారతదేశానికి ఐరోపా ఆర్థిక సమాజానికీ (ఇఈసీ) మధ్య సంబంధాలు బాగా విస్తృతంగా వున్నాయి. అయితే వాటి విస్తరణకు యింకా ఎక్కువ అవకాశం వుంది. మరింత విస్తృతమైన సంబంధాలు నెలకొనడం ఉభయతరకంగా వుంటుంది. సమాచార వ్యవహారాల విషయంలో గల అంతరాన్ని తొలగించటానికి వ్యాపారాభివృద్ధి వైవిధ్యాలకు పారిశ్రామిక ఉత్పత్తిరంగంలో సహకారానికి భారతీయ నైపుణులు, సామగ్రుల భారతీయ నైపుణులు, సామగ్రుల వినియోగానికి తీసుకొనవలసిన చర్యలు ప్రతిపాదనలను గురించి భారత్, ఐరోపా ఆర్థిక సమాజాల సమిష్టి సంఘం పరిశీలిస్తున్నది" అని శ్రీ వాజపేయీ చెప్పారు. భారత్, ఇ. ఇ. సి.ల మధ్య కుదుర్చుకొనబడిన వాణిజ్య సహకార ఒడంబడిక మరింత ఉన్నతమైన ఆర్థిక సామాజిక లక్ష్యం సాధనను నెరిగా వక్కాణించిందని ఆయన సూచించారు.

సమీకృత గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్టులలో ముఖ్యంగా ఉపాధి ప్రధానమైన వాటిలో ఐరోపా ఆర్థిక సమాజం యొక్క సహాయాన్ని తాము ఎక్కువగా పొందిస్తామని విదేశీ వ్యవహారాల మంత్రి తెలిపారు.

భారతదేశంలో—బహుళ ప్రపంచంలోనే ప్రజాస్వామ్యం ఒక ప్రధానమైన పరిణామదశను చేరుకున్న అతిముఖ్యమైన సమయంలో శ్రీ హోఫర్ కాంప్ యీ దేశం సందర్శిస్తున్నారని ఆయన చెప్పారు.

ఆంధ్ర లలితకళా సమితి దశాబ్ద ఉత్సవం తొలిరోజు కార్యక్రమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 16 : దక్షిణమధ్య రైల్వే ఉద్యోగుల సాంస్కృతిక సంస్థ 'ఆంధ్ర లలితకళా సమితి' దశాబ్ది ఉత్సవాలు ఇక్కడి కీస్ హైస్కూలులో శనివారం ప్రారంభమైనాయి.

లలితకళలు, సాహితీరంగంలో విశిష్ట సేవలు చేసి, పేరు ప్రఖ్యాతులు గడించిన నాటక రచయిత శ్రీ ప్రఖ్యాత శ్రీరామమూర్తి, నటుడు, దర్శకుడు శ్రీ బి. వి. రాఘవరావు ప్రభృతులు 13 మందిని సమితివారు శాలువలతో సత్కరించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ జి. కోటేశ్వరరావు స్వాగతం పలికారు. సన్మానితులంతా సమితి సభ్యులు.

డా. దివాకర్ల వెంకటావధాని సభకు అధ్యక్షత వహించారు. అంతర్జాతీయ తెలుగు సంస్థ డైరెక్టరు డా. పి. ఎస్. ఆర్. అప్పారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

సీనియర్ కుమారి మంజుల సమితివారు ఈ సందర్భంగా ప్రచురించిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. హాస్యనటుడు శ్రీసారథి, రచయిత శ్రీ చలసాని గోపి కూడా వేదిక నలంకరించారు. శ్రీ సారథి తమ చమత్కృతులతో ప్రేక్షకులను ఆహ్లాదపరిచారు.

తొలుత సమితి అధ్యక్షుడు డా. కె. రాధేంద్రరావు సన్మానితులను సభకు పరిచయం చేశారు.

తదుపరి శ్రీ వి. వాసుదేవ్ అండ్ పార్టీ వారిచే లలిత సంగీత కచేరి జరిగింది.

సహాయ కార్యదర్శి శ్రీ చంద్రశేఖరరావు వందన సమర్పణ చేశారు.

తదుపరి ప్రధాని

నాయక్ సూచనపై చవాన్ విమర్శ

బొంబాయి, మే 16: లోక్‌సభలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ నాయకులుగా తనను ఎన్నుకున్నంత మాత్రాన ఈసారి ప్రధానిపదవి తమకే కట్టబెట్టుతారని భావించరాదని శ్రీ చవాన్ సూచించారు.

"ప్రభుత్వంలో అన్నిముఖ్యమయిన పదవులను నేను నిర్వహించాను. ఇంకా సాధించాల్సింది ఏదీలేదు. ఈసారి ప్రధానిపదానికి నాపేరు ప్రచారంలోకి తీసుకురావడం ద్వారా నాకు అనవసరంగా శత్రువులను సృష్టించవలదని కోరుతున్నాను." అని మహారాష్ట్ర, బొంబాయి పి.సి.సి.లు నిర్వహించిన శిబిరం ముగింపు సమావేశంలో చెప్పారు.

అంతకు ముందు మాజీ ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ మాట్లాడుతూ మహారాష్ట్రకు చెందిన కాంగ్రెసువాదిని ఈసారి ప్రధాన మంత్రిగా చేయడానికి అవసరమయిన ఎట్టి త్యాగానికయినా సిద్ధపడాలని ఉద్బోధించారు. ఇతరచోట్లకంటె ఈ రాష్ట్రంలోని కాంగ్రెస్ వాదులకు ఈ విషయంలో బాధ్యతలెక్కువని, ఈ లక్ష్యంనుంచి వారు ఒక్క అంగుళంవేర అయినా దూరం కాజాలరని చెప్పారు. మన దేశంలో చాయామాత్రంగా వ్యవస్థ లేదని, నిజానికి ద్విపక్ష వ్యవస్థ వున్నచోట్ల ప్రతిపక్ష నాయకుడు మరుసటి ప్రధానమంత్రి అవుతూవుండడం సంప్రదాయమని అన్నారు. కాంగ్రెసువాదులు మెళకువతో వ్యవహరిస్తూ వుండాలని కోరారు.

—oo—

విరోధ్ చిత్రనిర్మాణం: ఫెర్నాండజ్ ఖండన

పూనే, మే 16 : కొన్నిపత్రికలలో బరోడా డైనమైట్ కేసుకు సంబంధించిన ఇతివృత్తంతో తనపై 'విరోధ్' అనే హిందీచిత్రం తీయబోతున్నట్లు వెలువడిన వార్తను కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ ఫెర్నాండెజ్ ఖండించారు. నాపై ఒక చిత్రం తీయమని ముంబాయికి వస్తానని నేను వాగ్దానం చేయలేదని చెప్పారు. నేను ఎవరికీ చెప్పలేదు. ఆ విషయంలో నాకే విధమైన సంబంధం లేదని ఆ విషయాన్నిదృష్టికి వచ్చిన ఒక విలేకరి ప్రశ్నకు ఆయన పై సమాధానం ఇచ్చారు.

నా అజ్ఞాత కార్యకలాపాలు నాకు తప్ప మరెవ్వరికీ తెలియవు. ఆఖరికి నా భార్యకు కూడా తెలియవని ఆయన చెప్పారు.

మీ డబ్బుకు అదనపు విలువ చేకూర్చండి— గోద్రెజ్ చావీ బార్ తో

మీ డబ్బుకు అదనపు విలువ ఎందుకు చేకూరుతుందంటే గోద్రెజ్ చావీ బార్ మీకు మాత్రం శ్రమ లేకుండా మేలైన ఉతుకు నిచ్చేందుకు శ్రేష్ఠంగా రూపొందించబడింది. దీని ధర తక్కువ, వాడకంలో పొదుపు. ఎందుకంటే ఇది తొందరగా అరిగిపోదు.

గోద్రెజ్ చావీ బార్ —శుభ్రంగా, పొదుపుగా ఉతికేందుకు మీకు అనువైనది.

CASGS-103-235 TEL

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor S. Radhakrishna. Phones: 36992, 35867.



అలుమగలు

ఉన్నతమైన శ్రేణిలో, ప్రతి యొక్కరికి అందుబాటు ధరల శ్రేణిలో నాణ్యమైనవి లభిస్తాయి.



ఆల్మోనార్డ్ పరిశోధనా మరియు అభివృద్ధి కార్యక్రమం, ఆధునాతన డిజైనింగ్ ఉత్పత్తిలో ఆధునిక సాంకేతిక పోకడలు, వీటి కలయికవల్లనే మీ అవసరాలకు తగినట్లు, మీరు వెచ్చించే డబ్బుకు అందుబాటులో నాణ్యమైన ఫ్యాను లభించగలవు.

ఆల్మోనార్డ్

ప్రయివేట్ లిమిటెడ్
ఆఫ్‌సాకి - విహార్ రోడ్
సాకి—నాక, బొంబాయి - 400072.
ఫోన్స్ : 581650—584603.
గ్రాము : 'SLEEK'

మద్రాసు ఆఫీసు.
150 బి. మౌంట్ రోడ్, మద్రాసు 600002.
ఫోన్ : 812452.

ఆల్మోనార్డ్ డొమెస్టిక్, కమర్షియల్, టేబుల్, వాల్, పెడస్టల్, ఎకనామి మోడల్స్‌లలో

అన్ని ప్రముఖ ఎలక్ట్రికల్ స్టోర్‌లలో లభించును.